డా॥ వై.ఎస్.ఆర్.

# రైతు భరోసా

వ్యవసాయ, ఉద్యాన, మరియు పట్టు పరిశ్రమ రైతుల సచిత్ర మాస పత్రిక

సంపుటి - 02 సంచిక - 11 మే 2022 పేజీలు - 44 వెల : రు. 25/-



## విత్తన పంపిణీకి పకడ్బందీ ప్రణాళిక

## ముందస్తుగానే ఖరీఫ్ పండుగ

## జలాశయాలకు జూన్‌లోనే నీటి విడుదల



వరుసగా నాలుగో ఏడాది
రైతు భరోసా సాయం విడుదల



# ఖరీఫ్
## సాగుకు సమాయత్తం ఇలా...





పంట అవశేషాల తొలగింపు



లోతు దుక్కులు



భూసార పరీక్షలు





పచ్చిరొట్ట ఎరువులతో
భూసారం పెంపు



విత్తన రకాల ఎంపిక-విత్తనశుద్ధి



మొలకశాతం పరీక్షలు



ముందస్తు కలుపు నివారణ చర్యలు

వ్యవసాయ శాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము




## విషయసూచిక

మే - 2022


సంపాదకీయం

| | | |
|---|---|---|
| 1. | ముందస్తు ఖరీఫ్ పండుగ | 5 |
| 2. | ఆర్బీకేల్లో ఎనీ టైమ్ మనీ | 7 |
| 3. | ఛాంపియన్.. ఆర్బీకే ! | 8 |
| 4. | రైతు కుటుంబాలకు - రూ.72 కోట్ల సాయం | 10 |
| 5. | ఆర్బీకేలతో రైతులకు నాణ్యమైన సేవలు | 12 |
| 6. | వ్యవసాయ సేవల్లో విప్లవాత్మక మార్పులు | 13 |
| 7. | వ్యవసాయానికి డ్రోన్లు | 14 |
| 8. | తక్కువ వ్యయం - ఎక్కువ లాభం : చిరుధాన్యాల సాగు | 16 |
| 9. | టమాటోలో బుడిపెల కథ తెలుసా...? | 19 |
| 10. | లోతు దుక్కులతో ప్రయోజనాలెన్నో...! | 20 |
| 11. | చిత్రమాలిక | 22 |
| 12. | తామరపురుగుతో తస్మాత్ జాగ్రత్త ! | 24 |
| 13. | గులాబిరంగు పురుగు వ్యాప్తి నివారణ చర్యలు | 25 |
| 14. | తీగజాతి కూరలు - ఆరోగ్య కారకాలు | 26 |
| 15. | ఆరోగ్యకరమైన బెల్లం తయారీ ఇలా.. | 28 |
| 16. | పచ్చిరొట్ట... సేంద్రియాలకు దిట్ట | 30 |
| 17. | పసుపు సాగుతో అధిక దిగుబడి | 32 |
| 18. | సగ్గుబియ్యం తయారీ @ కర్రపెండలం | 34 |
| 19. | పాలీహౌస్‌లో పుట్టగొడుగుల పెంపకం | 36 |
| 20. | సమీకృత రైతు సమాచార కేంద్ర వాట్సప్ నెంబర్లకు వచ్చిన రైతుల సందేహాలు - సమాధానాలు | 37 |
| 21. | సందేహాలు - సమాధానాలు | 39 |
| 22. | సమీకృత రైతు సమాచార కేంద్రానికి రైతులు తరచూ అడిగే ప్రశ్నలు | 41 |
| 23. | సమీకృత రైతు సమాచార కేంద్రంపై రైతుల స్పందన | 42 |





ప్రధాన సంపాదకులు
**శ్రీ చేవూరు హరికిరణ్,** ఐ.ఏ.ఎస్.
వ్యవసాయ స్పెషల్ కమీషనర్



సంపాదకులు
**శ్రీ వి. శ్రీధర్**
జాయింట్ డైరెక్టర్, ఆర్.బి.కె.

కార్యనిర్వాహక సంపాదకులు
**శ్రీ వి. హరగోపాలరాజు**

సహాయ సంపాదకులు
**శ్రీ ఎన్.సి.హెచ్. బాలు నాయక్,** డి.డి.ఎ
**శ్రీ డి. వెంకటేశ్వర్లు,** డి.డి.ఎ
**డా॥ బి.ఎస్. శ్రీనివాసాచార్యులు,** ఏ.డి.ఎ
**శ్రీ జె. వెంకటరావు,** ఎ.డి.ఎ
**శ్రీ కె. ఆంజనేయ కుమార్,** ఎ.ఒ



*రచనలు పంపాల్సిన చిరునామా :*
వ్యవసాయ కమీషనర్ వారి కార్యాలయం
చుట్టుగుంట, పాత మిర్చియార్డు, గుంటూరు
E-mail : mediaproductionap@gmail.com


డా. వైఎస్ఆర్ రైతు భరోసా సంచిక డిజిటల్ ఎడిషన్
apagrisnet.gov.in అందుబాటులో ఉంది


డా॥ వై.ఎస్.ఆర్. రైతు భరోసా సచిత్ర మాసపత్రిక సంవత్సర చందా - రూ.300/-
యూనియన్ బ్యాంక్, గోరంట్ల శాఖ ఖాతా నెం. 069610100200430 కు నేరుగా గూగుల్ పే, ఫోన్ పే ద్వారా పంపవచ్చు. డి.డి.లు పంపాల్సిన చిరునామా : ది ఎడిటర్, డా. వై.ఎస్.ఆర్. రైతు భరోసా మాసపత్రిక, వ్యవసాయ కమీషనర్ కార్యాలయం చుట్టుగుంట, పాత మిర్చియార్డు, గుంటూరు




**సంపాదకీయం**

# విత్తన పంపిణీకి పకడ్బందీ ప్రణాళిక

రైతు సంక్షేమంతోనే రాష్ట్ర సౌభాగ్యం సాధ్యమని దృఢంగా నమ్మే వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి గారు. ఆయన అధికారంలోకి వచ్చింది మొదలు తాను వేసే ప్రతీ అడుగు రైతు అభ్యున్నతికే దోహదపడాలని ఆశిస్తున్నారు. అందుకే రైతు విత్తనం రైతుకే అన్న పథకం ప్రవేశపెట్టి దిగ్విజయంగా అమలు చేస్తున్నారు. ఏ ప్రాంతానికి, ఏ నేలకు ఏ విత్తనం అవసరమో ముందుగా గుర్తించి దాన్ని సబ్సిడీ ధరకు రైతులకు అందేలా చూస్తున్నారు. వరి, అపరాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు ఇలా రైతుకు అవసరమైన ప్రతి విత్తనాన్ని ముందుగానే సేకరించి, నాణ్యతా పరీక్షలు నిర్వహింపజేసి అన్నదాతకు అందుబాటులో ఉంచుతున్నారు. రైతు తాను వేయదలచుకున్న పంటకు సంబంధించిన విత్తనం కోరుకున్న 48 నుంచి 72 గంటల్లోపు అందేలా వ్యవసాయశాఖ ఏర్పాట్లు చేసింది.

జాతీయ ఆహార భద్రతా పథకం కింద ప్రస్తుతం ఖరీఫ్ కాలానికి సబ్సిడీ విత్తనం పంపిణీకి వ్యవసాయ శాఖ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందులో జాతీయ ఆహార భద్రతా పథకం అమలయ్యే జిల్లాలో వరి విత్తనానికి క్వింటాలకు రూ. వెయ్యి వంతున ఇతర జిల్లాల్లో రూ. 500 వంతున సబ్సిడీ వర్తించనుంది. రాగి, కొర్ర, సామలు, ఆరికెలు, అండుకొర్రలు వంటివి 50 శాతం సబ్సిడీపై రైతులకు పంపిణీ చేయనున్నారు. శనగలకు 25 శాతం సబ్సిడీ, కందులు, పెసలు, మినుములు వంటివాటికి 30 శాతం రాయితీపై ఇస్తారు. రాయలసీమ జిల్లాల్లో విస్తృతంగా పండించే వేరుశనగకు 40 శాతం రాయితీపై పంపిణీకి సిద్ధం చేశారు. వేరుశనగ విత్తనం 3,82,860 క్వింటాళ్ల పంపిణీకి రూ. 13,155 లక్షలను ప్రభుత్వం వెచ్చించనుంది. అలాగే వరి విత్తనం 1,83,726 క్వింటాళ్ళ పంపిణీకి రూ. 2,361 లక్షలు సబ్సిడీ భరిస్తోంది.

వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి గారు అధికారంలోకి వచ్చింది మొదలు నాణ్యమైన, ధృవీకరించిన విత్తనాలు పంపిణీ చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో అవార్డు కూడా దక్కించుకుంది. ప్రభుత్వ పకడ్బందీ చర్యలు, పారదర్శక విధానాల వల్ల రాష్ట్రం మొత్తం మీద విత్తనాల పరంగా ఎక్కడా, ఎటువంటి ఫిర్యాదు లేకపోవడం ఇక్కడ ప్రస్తావనార్హం.

ఈసారి కూడా విత్తన పంపిణీకి ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. గత నాలుగు సీజన్లలో నాణ్యమైన, ధృవీకరించిన విత్తనాలు సక్రమంగా అందడంతో రైతుల్లో పూర్తిగా విశ్వాసం ఏర్పడింది. నిర్దిష్ట సమయాల్లో క్రమం తప్పకుండా రైతుభరోసా సాయం, పెట్టుబడి రాయితీ, సున్నావడ్డీ పంటరుణాలు, భూసార పరీక్ష ఫలితాలు, సమయానుకూల పంట సలహాలు, సూచనలు రైతులకు అందుతున్నాయి. వీటన్నిటికి తోడు ప్రకృతి కూడా సహకరించడంతో గత ఖరీఫ్‌లో అన్నదాతలు మునుపెన్నడూ లేనంతగా అత్యధిక పంట దిగుబడులు సాధించి రికార్డు సృష్టించారు.

ఇదే ఉత్సాహంతో, రానున్న ఖరీఫ్ పంట కాలానికి మొత్తం 19 రకాల విత్తనాలను సబ్సిడీపై పంపిణీకి ప్రభుత్వం సన్నద్ధమైంది. ఇందుకోసం ప్రభుత్వం రూ. 196.70 కోట్లను వెచ్చిస్తోంది.

# ముందస్తుగానే ఖరీఫ్ పండుగ

## ఆర్బీకేల్లో ఈ ఏడాది నుంచే డ్రోన్ల వినియోగం : సీఎం జగన్



**తుఫానుల బారిన పడి రైతుల పంటలు నష్టపోకుండా ప్రణాళిక. సీఎం జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం. గోదావరి డెల్టాకు జూన్ 1న, కృష్ణా డెల్టా, పెన్నా బేసిన్‌కు జూన్ 10న, ఇతర రాయలసీమ ప్రాజెక్టులకు జూన్ 30న సాగర్ ఆయకట్టుకు జూలై 15న నీరు. ఇందుకు అనుగుణంగా రైతులు సాగుకు సమాయత్తం కావాలి.**

రాష్ట్రంలో రానున్న ఖరీఫ్‌లో జలాశయాల కింద రైతులకు ముందుగానే సాగునీరు అందించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ సీజన్‌ను ముందుగా ప్రారంభించే దిశగా అడుగులు వేస్తోంది. గోదావరి, కృష్ణా డెల్టాలతో పాటు సోమశిల కింద ఉన్న ప్రాజెక్టులు, రాయలసీమ ప్రాజెక్టుల నుంచి ఖరీఫ్‌కు ముందస్తుగా నీటిని విడుదల చేయాలని సచివాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం నిర్ణయం తీసుకుంది. తుఫానుల బారిన పడి రైతుల పంటలు నష్టపోకుండా ఉండేలా ఖరీఫ్‌కు ముందస్తు నీటి విడుదల ప్రణాళికకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు మే, జూన్ నెలల్లో అమలు చేయనున్న నవరత్నాల పథకాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ప్రైవేట్ రంగంలో హెల్త్ హబ్‌లకు భూములను కేటాయించడంతో పాటు పలు పరిశ్రమల ఏర్పాటుకు ఏపీఐఐసీకి భూములు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. 2022-27 ఏపీ ఎగుమతుల ప్రోత్సాహక విధానానికి, 2022-27 ఏపీ లాజిస్టిక్ విధానానికి పచ్చజెండా ఊపింది.

వైఎస్సార్ హయాంలో పుష్కలంగా వర్షాలు కురిసాయి. ఇప్పుడు ఆయన తనయుడు, సీఎం జగన్ హయాంలోనూ పుష్కలంగా వర్షాలు కురవడంతో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు బాగున్నాయి. దీంతో రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఖరీఫ్‌కు ముందస్తుగా నీరు విడుదల చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ విషయాన్ని రైతులకు ముందుగా తెలియ జేయడం ద్వారా ముందస్తు ఖరీఫ్ పంటల సాగుకు అవసరమైన ఏర్పాట్లును చేసుకుని సమాయత్తం అవుతారు.

**డ్రోన్ల వినియోగానికి పచ్చ జెండా :** వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగాన్ని ఈ ఏడాది నుంచి అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు ఆదేశించారు. నానో ఫర్టిలైజర్స్, నానో పెస్టిసైడ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో డ్రోన్ల పాత్ర కీలకం కానుందని తెలిపారు. డ్రోన్ల రాకతో మోతాదుకు మించి రసాయనాల వాడకం తగ్గిపోయి పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. ప్రతీ రైతు భరోసా కేంద్రంలో డ్రోన్లు అందుబాటులోకి తేవడంతోపాటు నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. వైఎస్సార్ రైతు భరోసా, పంటల బీమా, సబ్సిడీపై వ్యవసాయ ఉపకరణాల పంపిణీ, కిసాన్ డ్రోన్లు, ఖరీఫ్ సన్నద్ధత, మిల్లెట్

"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."



పాలసీ, పంట మార్పిడి తదితర అంశాలపై వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులతో ఇటీవల క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఆ వివరాలు:

**వీడియోలతో అవగాహన :** విద్యావంతులైన రైతులతో ప్రత్యేకంగా డ్రోన్ కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ జారీ చేయాలి. డ్రోన్లతో పురుగు మందుల స్ప్రే, ఎరువులను వినియోగించడంపై వీడియోల ద్వారా ఆర్బీకేల స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలి.

**రైతులకు వ్యక్తిగత యంత్ర పరికరాలు :** రైతులకు ఈ ఏడాది నుంచి సబ్సిడీపై వ్యక్తిగతంగా వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీకి కార్యాచరణ సిద్ధం చేయాలి. ఆర్బీకేలకు అనుబంధంగా ఏర్పాటైన సీహెచ్‌సీలు, క్లస్టర్ సీహెచ్‌సీల్లో ఉన్న యంత్రాలు కాకుండా డిమాండ్ సర్వే ఆధారంగా చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యతనిస్తూ సబ్సిడీపై పరికరాలు అందించేలా ప్రణాళిక రూపొందించాలి. జూన్ మొదటి వారంలో 3 వేల ట్రాక్టర్లను అందచేయాలి. 4,014 ఆర్బీకే స్థాయి (సీహెచ్‌సీ) కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు ప్రారంభించాలి. 402 కంబైన్డ్ హార్వెస్టర్లతో కూడిన క్లస్టర్ స్థాయి సీహెచ్‌సీలను కూడా ప్రారంభించాలి.

**రైతు చేతికి పెట్టుబడి సొమ్ము :** ఖరీఫ్ సీజన్ నాటికి రైతుల చేతిలో పెట్టుబడులు పెట్టేలా కార్యాచరణ ఉండాలి. మే 16న వైఎస్సార్ రైతుభరోసా, జూన్ 15లోగా పంట బీమా పరిహారం రైతులకు చెల్లించాలి. దీనివల్ల ఖరీఫ్ సీజన్ నాటికి రైతుల చేతిలో పెట్టుబడులు పెట్టినట్లు అవుతుంది. అర్హులైన ప్రతి ఒక్క రైతుకు భరోసా అందేలా చర్యలు తీసుకోవాలి. సీజన్‌కు ముందుగానే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను ఆర్బీకేల్లో అందుబాటులో ఉంచాలి. ఎక్కడా స్టాక్ లేదన్న సమాధానం ఆర్బీకేల్లో వినిపించడానికి వీల్లేదు. ఆర్బీకేల నుంచి జిల్లా స్థాయి వరకూ వ్యవసాయ సలహా మండళ్ల సమావేశాలు నిర్వహించేందుకు షెడ్యూల్ రూపొందించాలి. ఆర్బీకేల్లో ఇన్‌పుట్స్ కోసం స్టోరేజీ గదులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలి. ఆర్బీకేల స్థాయిలో ప్రకృతి, సహజ వ్యవసాయ సాగును ప్రోత్సహించేలా సీహెచ్‌సీ ఏర్పాటు చేయాలి.

**నా తరఫున లేఖలు పంపండి :** కౌలు రైతులకు సీసీఆర్సీ (క్రాప్ కల్టివేటర్స్ రైట్స్ కార్డు) జారీపై అవసరమైతే భూ యజమానుల ఇళ్ల వద్దకు వెళ్లి అవగాహన కల్పించాలి. సీసీఆర్సీ వల్ల భూ యజమానుల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని వివరించాలి. ఈమేరకు అన్ని వివరాలతో ముఖ్యమంత్రిగా నా తరఫున వారికి లేఖలు పంపాలి. సాధ్యమైనంత ఎక్కువ మందికి సీసీఆర్సీలు జారీ చేయడం ద్వారా ప్రభుత్వం సంక్షేమ పథకాలను కౌలు రైతులకు అందచేయాలి.

**అధికారులకు సీఎం అభినందన :** వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు మన దేశం నుంచి ఐ.రా.స. ప్రతిష్టాత్మక ఎఫ్.ఏ.వో. ఛాంపియన్ అవార్డుకు నామినేట్ కావడంపై వ్యవసాయ శాఖ అధికారులను సీఎం జగన్ అభినందించారు. ఇది గొప్ప అచీవ్‌మెంట్ అని ప్రశంసించారు. ఈ సందర్భంగా మామిడి, అరటిపై రూపొందించిన కరదీపికలను సీఎం ఆవిష్కరించారు. సమీక్షలో వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, మార్కెటింగ్ శాఖ ముఖ్య కార్యదర్శి వై. మధుసూదన్‌రెడ్డి, వ్యవసాయ, ఉద్యానశాఖ కమిషనర్లు చేవూరు హరికిరణ్, ఎస్ఎస్ శ్రీధర్, ఏపీ సీడ్స్ ఎండీ శేఖర్ బాబు, వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ వీసీ టి. జానకీరామ్, రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ టి. విజయకుమార్ పాల్గొన్నారు.

**"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"**

# ఆర్బీకేల్లో ఎనీ టైమ్ మనీ




చాలా గ్రామాలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండవు. ఉన్నా అరకొరగానే ఉంటాయి. ఏటీఎంల సంగతి సరేసరి. డబ్బులు తీసుకోవాలంటే మైళ్లకొద్దీ దూరం వెళ్లాలి. తీరా అక్కడికి వెళ్లాక ఏటీఎంలో డబ్బులు లేకపోతే మరో ఏటీఎంకి ప్రయాణం కట్టాలి. ఇది గ్రామీణ ప్రజలు నిత్యం అనుభవిస్తున్న కష్టం ఈ కష్టాన్ని గమనించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామీణులకు ఎప్పుడు కావాలంటే అప్పుడు నగదు అందుబాటులో ఉండేలా ఆర్బీకేలలోనే ఏటీఎంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎప్పుడూ నగదు ఉండేలా చూడాలన్నారు. దీంతో గ్రామీణులకు వ్యవసాయ ఉత్పాదకాలు, ఉపకరణాలతో పాటు నగదు కూడా అందుబాటులోకి వచ్చింది.

గ్రామీణుల ఆర్థిక అవసరాలను తీర్చేందుకు గ్రామ స్థాయిలో బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తేవాలని సంకల్పించింది వైఎస్ జగన్ ప్రభుత్వం. బ్యాంకింగ్ కరస్పాండెంట్‌లను ఆర్బీకేలకు అనుసంధానం చేసింది. ప్రతి ఆర్బీకే వద్ద ఏటీఎంలు ఏర్పాటు చేస్తోంది. రైతుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం, మొబైల్, నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించడం, పేపర్లు లేని (పేపర్ లెస్) ఆర్థిక లావాదేవీలను ప్రోత్సహించడం లక్ష్యంగా గ్రామ స్థాయిలో బ్యాంకింగ్ సేవలను విస్తరిస్తోంది. ఇప్పటికే 9,160 ఆర్బీకేల్లో బ్యాంకింగ్ కరస్పాం డెంట్‌లు అందుబాటులోకి వచ్చారు. మిగిలిన ఆర్బీకేల్లోనూ వీరి నియామకానికి బ్యాంకులు సన్నాహాలు చేస్తున్నాయి.

**పైలట్ ఏటీఎంలకు అనూహ్య స్పందన :** ప్రభుత్వ పిలుపు మేరకు ఆర్బీకేల వద్ద యూనియన్ బ్యాంక్ ఏటీఎంలు ఏర్పాటు చేస్తోంది. పైలట్ ప్రాజెక్టుగా జిల్లాకో ఆర్బీకే వద్ద ఏటీఎంలు ఏర్పాటు చేసింది. వీటి పనితీరుపై బ్యాంక్ అధ్యయనం చేసింది. ఈ ఏటీఎంలను ఆర్బీకేల పరిధిలోని ఏడు నుంచి పది గ్రామాలకు చెందిన పదివేల మందికి పైగా రైతులు, ప్రజలు వినియోగించు కుంటున్నట్లు గుర్తించారు. ప్రతి రోజూ 50 నుంచి 100 హిట్స్ వస్తున్నాయని, ప్రతి ఏటీఎం నుంచి రోజుకు రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షల వరకు నగదు తీసుకుంటున్నట్లు గుర్తించారు.

“చీడపీడలపై మీ సందేహాలను 8331056028 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి.”

**పల్లంట్ల ఆర్బీకే ఏటీఎం ది బెస్ట్ :** పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి మండలం పల్లంట్ల ఆర్బీకేలో తొలి ఏటీఎం ఏర్పాటు చేశారు. ఇది బెస్ట్ ఏటీఎంగా నిలిచినట్లు యూనియన్ బ్యాంక్ ప్రకటించింది. పల్లంట్లతో పాటు కురకూరు, లక్ష్మీపురం, త్యాజంపూడి, చిక్కాల, దూమంతుని గూడేనికి చెందిన 10 వేల మందికి పైగా ఈ ఏటీఎంను ఉపయోగించుకుంటున్నారు. గతంలో వీరంతా సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవరాపల్లి (మండల కేంద్రం)కి వెళ్లేవారు. గత సంవత్సరం నవంబర్‌లో ఏర్పాటు చేసిన ఈ ఏటీఎం రైతులతో పాటు విద్యార్థులు, ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఈ ఏటీఎంను రోజుకు 75 నుంచి 100 మంది వరకు ఉపయోగించుకుంటున్నట్లు బ్యాంక్ అధికారులు గుర్తించారు. రోజుకు సుమారు రూ. 4 లక్షలు విత్‌డ్రా అవుతున్నట్లు వెల్లడైంది. ఏ సమయానికి వెళ్లినా నగదు అందుబాటులో ఉండటంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**ఆర్బీకే ఏటీఎంలకు స్పందన బాగుంది :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారి సంకల్పం మేరకు ఆర్బీకేల వద్ద పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన ఏటీఎంలకు మంచి స్పందన లభిస్తోంది. మండల కేంద్రాలు, నగరాల్లో చాలా ఏటీఎంలకు లభించని ఆదరణ ఇక్కడ లభిస్తోంది. యూనియన్ బ్యాంక్ ఇండియా ద్వారా మరిన్ని ఏటీఎంలు ఏర్పాటు చేస్తున్నాం. ఆర్బీకేల వద్ద ఏటీఎంల ఏర్పాటుకు మిగిలిన బ్యాంకులు కూడా ముందుకొస్తున్నాయి. మలి దశలో కనీసం 100 ఏటీఎంలు ఏర్పాటు చేయాలని సంకల్పించాం.

**-వి. బ్రహ్మానందరెడ్డి, కన్వీనర్, ఎస్.ఎల్.బీ.సీ.**

# ఛాంపియన్.. ఆర్బీకే !

విత్తనం నుంచి విక్రయాల దాకా రైతన్నలకు చేదోడు వాదోడుగా నిలిచి గ్రామాల్లోనే సేవలన్నీ అందిస్తూ ప్రశంసలు అందుకుంటున్న వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు అంతర్జాతీయంగా అరుదైన గుర్తింపు దిశగా సాగుతున్నాయి. ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) (రోమ్) అంతర్జాతీయ స్థాయిలో అందించే అత్యున్నత, ప్రతిష్టాత్మక "ఛాంపియన్" అవార్డుకు ఆర్బీకేలను కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేయడం గమనార్హం.

**గ్రామ గ్రామాన రైతన్నకు భరోసా :** వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం.. పేరుకు తగ్గట్టుగానే ప్రతి గ్రామంలో అన్నదాతకు అండదండగా నిలుస్తోంది. దేశంలోనే కాదు.. ప్రపంచంలోనే రైతులకు అన్ని రకాల సేవలందిస్తున్న ఓ వినూత్న, విప్లవాత్మక వ్యవస్థ ఇది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్లలో ఈ వ్యవస్థకు రూపకల్పన చేశారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల దృష్టిని ఆకర్షించిన ఆర్బీకేలు ఇప్పుడు అంతర్జాతీయ అవార్డుకు నామినేట్ అయ్యాయి. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు బీజం వేసిన ఆర్బీకేలను మనదేశం తరఫున ఐరాస అనుబంధ సంస్థ ఎఫ్ఏఓ అందించే ఛాంపియన్ అవార్డు కోసం కేంద్ర ప్రభుత్వం సిఫార్సు చేసింది.

**రెండేళ్ల క్రితం రూపుదిద్దుకుని.. :** ప్రపంచంలో మరెక్కడా లేని రీతిలో సాగు ఉత్పాదకాలను రైతుల ముంగిటకు తీసుకెళ్లాలన్న ముఖ్యమంత్రి జగన్ సంకల్పం మేరకు రాష్ట్రంలో సచివాలయాలకు అనుబంధంగా గ్రామ, పట్టణ స్థాయిలో 10,778 ఆర్బీకేలు ఏర్పాటయ్యాయి. 2020 మే 30న శ్రీకారం చుట్టిన ఈ ఆర్బీకేల ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి సమస్త సేవలన్నీ రైతులకు అందిస్తున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు.. ఇలా నాణ్యమైన సాగు ఉత్పాదకాలన్నీ అందించడమే కాకుండా రైతు పండించిన పంటను కూడా నాలెడ్జ్ హబ్‌లుగా తీర్చిదిద్దిన ఆర్బీకేల ద్వారానే కొనుగోలు చేస్తున్నారు. ఆర్బీకేల ద్వారా అందిస్తున్న సేవలను గుర్తించిన పలు రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రాల్లోనూ అమలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఆర్బీకేలను సందర్శించి వాటి సేవలను ప్రశంసించాయి. తాజాగా ఎఫ్ఏఓ అందించే ప్రతిష్టాత్మక ఛాంపియన్ అవార్డుకు నామినేట్ కావడం మరో అరుదైన గౌరవమని అధికారులు పేర్కొంటున్నారు.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

**ఆహార భద్రత - 2030 లక్ష్యం :** ప్రపంచ వ్యాప్తంగా మానవాళి చురుకైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడిపేలా 'ఆహార భద్రత - 2030' ద్వారా నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించే లక్ష్యంతో ఎఫ్ఏవో కృషి చేస్తోంది. ఇందుకోసం ఐక్యరాజ్యసమితి భాగస్వామ్య దేశాలకు వివిధ రూపాల్లో చేయూతనిస్తోంది. అంతర్జాతీయంగా అగ్రిఫుడ్ వ్యవస్థలను మార్చడం లేదా మార్పు కోసం స్థిరమైన అభివృద్ధి అజెండాతో పనిచేసే సంస్థలు, ప్రభుత్వాలను ఏటా అవార్డుతో సత్కరిస్తుంది. ఈ అవార్డు కింద 50 వేల యూఎస్ డాలర్లను అందజేస్తారు.

**పలు దశల్లో వడపోత :** ప్రతిష్టాత్మక ఛాంపియన్ అవార్డు కోసం ఎఫ్ఏవో అంతర్జాతీయంగా నామినేషన్లను ఆహ్వానించింది. ఆంధ్రప్రదేశ్‌లో రెండేళ్లుగా గ్రామస్థాయిలో సేవలందిస్తున్న వైఎస్సార్ ఆర్బీకేలను రోల్ మోడల్‌గా గుర్తించిన కేంద్ర ప్రభుత్వం మన దేశం తరఫున ఈ అవార్డు కోసం ఎఫ్ఏవోకు నామినేట్ చేసింది. అందరికీ సుస్థిర ఆహార భద్రత కల్పించే లక్ష్యంతో అనుసరిస్తున్న వినూత్న విధానాలు, వ్యవస్థలు, వాటి ద్వారా వచ్చిన మార్పులు, ఉత్పత్తి, పోషకాహారం, పర్యావరణం, జీవన విధానాల్లో సాధించిన మెరుగైన ఫలితాలు లాంటి అంశాలను అవార్డుకు ప్రామాణికంగా తీసుకుంటారు. వివిధ దేశాల నుంచి అందిన నామినేషన్లను వివిధ దశల్లో వడపోస్తారు. చివరిగా అంశాల వారీగా అర్హత కలిగిన సంస్థలు, ప్రభుత్వాలను ఐరాస అత్యున్నత కౌన్సిల్ ఎంపిక చేస్తుంది. జూన్ 13 నుంచి 17వ తేదీ వరకు ఐక్యరాజ్య సమితిలో జరిగే ఎఫ్ఏవో169వ కౌన్సిల్ సమావేశంలో డైరెక్టర్ జనరల్ చేతుల మీదుగా ఎంపికైన సంస్థలు/ప్రభుత్వాలకు ఛాంపియన్ అవార్డును ప్రదానం చేస్తారు.

**అందరికీ ఆదర్శం :** ఆర్బీకే వ్యవస్థ వినూత్నం, విప్లవాత్మకం. దేశమంతా అమలు చేయతగ్గ ఓ ప్రయోగం. ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేసేలా సిఫార్సు చేస్తాం. ఆర్బీకేలకు భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందిస్తుంది. వీటి పనితీరును మరింత మెరుగు పరిచేందుకు లోతైన అధ్యయనం కూడా చేస్తుంది.

**-డాక్టర్ ఏకె సింగ్,** ఐసీఎఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్

**దేశమంతా అనుసరించాలి :** ఆర్బీకేల ద్వారా అందిస్తున్న సేవలు జాతీయ స్థాయిలో అమలు చేయతగ్గవి. ఈ-క్రాప్ ద్వారా పంటల వారీగా సాగు విస్తీర్ణం, రైతుల వివరాలను నమోదు చేస్తున్న తీరు బాగుంది. వాస్తవ సాగుదారులకు పంట రుణాలతో పాటు అన్ని రకాల రాయితీలు అందేలా ఈ-క్రాప్‌ను ఈకేవైసీతో అనుసంధానించడం మంచి ఆలోచన. బ్యాంకింగ్ కరస్పాండెంట్ల ద్వారా ఆర్బీకేల్లో గ్రామస్థాయిలో బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తేవడం గొప్ప విషయం. ఈ తరహా ప్రయత్నం దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇప్పటివరకు చూడలేదు.

**-కయా త్రిపాఠి,** సోనాలి సేన్ గుప్తా, ఆర్బీఐ సీజీఎంలు

**ఇలాంటి వ్యవస్థ ఇంకెక్కడా లేదు :** ఆర్బీకే లాంటి వ్యవస్థ ప్రపంచంలో ఏ దేశంలోనూ లేదు. ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్, ఆర్బీకే స్టూడియోలు ఓ వినూత్న ఆలోచన. వీటి ద్వారా గ్రామ స్థాయిలో రైతు ముంగిటకు నేరుగా నాణ్యమైన సేవలందించడం నిజంగా ప్రశంసనీయం. ఆర్బీకేల బలోపేతానికి ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసే అవకాశం రావడాన్ని గర్వకారణంగా భావిస్తున్నాం.

-ఆర్బీకేల సందర్శన సందర్భంగా టోమియో షిచిరీ, ఎఫ్ఏవో కంట్రీ హెడ్



**మనకు గర్వకారణం :** అంతర్జాతీయ స్థాయిలో ఎఫ్ఏఓ అందజేసే ఛాంపియన్ అవార్డుకు మన ఆర్బీకేలను కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేయడం గర్వకారణం. ఎఫ్ఏఓ కంట్రీ హెడ్ టోమియో షిచిరీ బృందం గతంలో ఆర్బీకేలను స్వయంగా పరిశీలించి ప్రశంసించింది. ఆర్బీకేల ద్వారా రైతులకు మెరుగైన సాంకేతిక సామర్థ్యాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలసి పనిచేసేందుకు అవగాహన ఒప్పందం కూడా చేసుకుంది. ప్రపంచంలో మరెక్కడా లేని ఆర్బీకేల వ్యవస్థకు ఛాంపియన్ అవార్డు కచ్చితంగా వస్తుందన్న నమ్మకం ఉంది.

**-పూనం మాలకొండయ్య,** స్పెషల్ సీఎస్, వ్యవసాయశాఖ

"చీడపీడలపై మీ సందేహాలను 8331056149 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# రైతు కుటుంబాలకు ₹ 72 కోట్ల సాయం



అందరికీ అన్నం పెట్టే రైతు ఎప్పుడూ ఆనందంగా ఉండాలి. నికర ఆదాయం పొందాలి. పెట్టుబడి వ్యయం తగ్గాలి. అప్పుల భారంతో బలవన్మరణానికి పాల్పడకూడదు. అసలు ఆత్మహత్య అన్న ఆలోచనే రాకూడదు. ఇదీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గారి ఆలోచన. తన సుదీర్ఘ పాదయాత్రలో రైతుల కష్టాలు కళ్లారా చూసిన ఆయన ఆనాడే ఓ నిర్ణయం తీసుకున్నారు. తమ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం కావాలని అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆయన ఆలోచన, ఆచరణ, కార్యాచరణ ప్రతిదీ రైతు అభ్యున్నతికి ముడిపడినదే. అలా ఆవిర్భవించినవే రైతు భరోసా కేంద్రాలు. రైతు కోరుకున్న ప్రతిదీ 48 గంటల్లోగా అందిస్తూ వారి మన్ననలను పొందుతున్నాయి.

అయితే అన్నదాతల బలవన్మరణ సంఘటనలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. కుటుంబ పెద్ద అఘాయిత్యానికి పాల్పడితే ఆ కుటుంబం వీధిన పడకుండా, తక్షణ సాయం అందించాలన్నది ముఖ్యమంత్రి వర్యుల నిర్దేశం. అంతేకాకుండా ఇలాంటి బాధిత కుటుంబాలకు గత ప్రభుత్వం ఇచ్చిన రూ.5 లక్షల పరిహారాన్ని ఆయన రూ.7 లక్షలకు పెంచారు. అంతేకాకుండా నెలరోజుల్లోనే ఆ కుటుంబాన్ని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు.

అధికారంలోకి వచ్చింది మొదలు ఈ రోజు వరకు రైతు బలవన్మరణం బాధిత కుటుంబాలను అలక్ష్యం చేయలేదు. పరిహారం మంజూరులో జాప్యం జరగలేదు.

గత ప్రభుత్వ హయాంలో ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాల్లో పరిహారం దక్కని వారికి కూడా మళ్లీ పరిశీలించి రూ.5 లక్షల వంతున అందజేసి ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి వర్యులది.

పరిహారం మంజూరు, అందజేత విషయంలో ఎక్కడా జాప్యం, లోపం జరగకూడదన్నది ప్రభుత్వ ఆశయం, అందుకోసం పటిష్ఠ యంత్రాంగాన్ని కూడా రూపొందించి అమలు చేస్తోంది.

- గౌరవ ముఖ్యమంత్రి వర్యులు, రైతు పక్షపాతి అయిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారి సూచన మేరకు 2014 నుంచి 2019 మే వరకు జరిగిన 773 రైతు బలవన్మరణాలను అధికార యంత్రాంగం పున:పరిశీలించింది. ఇందులో 469 రైతు కుటుంబాలు పరిహారానికి అర్హమైనవిగా నిర్ధారించి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల వంతున మొత్తం రూ.23.45 కోట్లు పరిహారంగా అందజేసింది.
- ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంటే 2019 జూన్ 1 నుండి 2019 డిసెంబరు ఆఖరు వరకు 308 రైతు కుటుంబాలకు రూ.7 లక్షల వంతున రూ.18.20 కోట్లు పరిహారంగా అందజేసింది.
- ఈ విధంగా 2019 నుంచి రూ.72.145 కోట్లు రైతు సంక్షేమానికి వెచ్చించింది. ఇందులో 694 బలవన్మరణాలు జూన్ 2019 తర్వాతివి కాగా, గత ప్రభుత్వ హయాంలో పరిహారానికి నోచని బాధిత కుటుంబాల్లో అర్హమైనవి 469 కూడా ఉన్నాయి.
- రైతులకు పరిహారం చెల్లింపుల్లో ఎక్కడా జాప్యం జరగకూడదనే ఉద్దేశ్యంతో బాధిత కుటుంబాలను తక్షణం ఆదుకునేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ల వద్ద రూ. కోటి వంతున కార్పస్ నిధి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంచింది.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

- 2021-22 బడ్జెట్లో పరిహారానికి రూ.20 కోట్లు కేటాయించగా రూ.15.345 కోట్లు బాధిత కుటుంబాలకు అందజేసింది.
- 2022-23 బడ్జెట్లో కూడా ఇందుకోసం రూ. 20 కోట్లు ప్రతిపాదించింది.
- ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు సత్వరం ఆదుకునేందుకు సంఘటన జరిగిన 30 రోజుల్లో పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శులు, ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. బీమా క్లెయిములు తక్షణం

| వ.సం. | జిల్లా | 2019 | 2020 | 2021 | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీకాకుళం | 0 | 0 | 0 | 0 |
| 2 | విజయనగరం | 0 | 0 | 1 | 1 |
| 3. | విశాఖపట్టణం | 8 | 0 | 0 | 8 |
| 4. | తూర్పుగోదావరి | 6 | 7 | 3 | 16 |
| 5. | పశ్చిమ గోదావరి | 16 | 10 | 4 | 30 |
| 6. | క్రిష్ణా | 9 | 11 | 8 | 28 |
| 7. | గుంటూరు | 66 | 38 | 19 | 123 |
| 8. | ప్రకాశం | 26 | 10 | 3 | 39 |
| 9. | నెల్లూరు | 9 | 1 | 4 | 14 |
| 10. | అనంతపురము | 52 | 44 | 25 | 121 |
| 11. | చిత్తూరు | 19 | 18 | 3 | 30 |
| 12. | వైఎస్సార్ కడప | 58 | 40 | 17 | 115 |
| 13. | కర్నూల్ | 101 | 81 | 39 | 221 |
| | **మొత్తం** | **370** | **260** | **126** | **756** |

పరిష్కరించేందుకు ఈ విభాగం తోడ్పడుతుంది.

- ఇందుకనుగుణంగా ఈ విభాగం ప్రత్యేక వెబ్సైట్ని కూడా రూపొందించింది. htpps//ysrbima.ap.gov.in/now/uniportal.aspx పేరిట ఉన్న ఈ వెబ్సైట్లో గ్రామ స్థాయి నుంచి రైతు ఆత్మహత్యకు సంబంధించిన వివరాలు నేరుగా జిల్లా కలెక్టరు / వ్యవసాయ శాఖ కమీషనర్కు చేరుతాయి. ఆయా ఉన్నతాధికారులు వీటిని పరిశీలించి పరిహారం మంజూరు చేస్తారు.
- గ్రామ / వార్డు సచివాలయ విభాగాల ద్వారా విఆర్ఓ, ఎమ్మార్వో, సబ్ కలెక్టర్ / ఆర్డీఓ, జిల్లా వ్యవసాయాధికారులు / జేసీలు / కలెక్టర్లకు వేర్వేరు లాగిన్లు రూపొందించారు.
- 2022 ఏప్రిల్ వరకు వైఎస్సార్ బీమా పోర్టల్ ద్వారా సుమారు 95 రైతు బలవన్మరణాలు వివరాలు నమోదయ్యాయి.
- ఇందులో 43 మంది బాధిత కుటుంబాలకు ఏప్రిల్ 12న రూ.7 లక్షల వంతున పరిహారం విడుదల చేశారు. మరో 91 మంది వివరాలు ఆన్లైన్లో పరిశీలించి తక్షణ సాయం రూ.లక్ష వంతున ఇవ్వడానికి జిల్లా స్థాయిలో ఆమోదం తెలిపారు.
- తాజాగా జిల్లాల పునర్విభజన తర్వాత ఆన్లైన్లో నమోదుకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారు.
- కొత్త జిల్లాలు ఏర్పడిన ప్రకారం ఆయా గ్రామాలు, మండలాలు, సబ్ డివిజన్ల గుర్తింపులో యంత్రాంగం చురుగ్గా వ్యవహరిస్తోంది.




మే 16న గణపవరంలో వరుసగా నాలుగో ఏడాది రైతు భరోసా సాయం చెక్కు విడుదల చేస్తున్న ముఖ్యమంత్రివర్యులు

"చీడపీడలపై మీ సందేహాలను 8331056150 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# ఆర్బీకేలతో రైతులకు నాణ్యమైన సేవలు

## గవర్నర్ శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్

రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకే) ద్వారా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన సేవలందిస్తోందని గవర్నర్ శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రశంసించారు. ఆయన కృష్ణాజిల్లా వణుకూరులోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. ఆర్బీకేల ద్వారా అందిస్తున్న సేవలను రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య శాఖ స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ.. రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా నాణ్యమైన, ఉన్నతమైన సేవలందించేందుకు ప్రభుత్వం ఆర్బీకేలు ఏర్పాటు చేసిందని చెప్పారు. ఇది చరిత్రాత్మక నిర్ణయమన్నారు. ఆర్బీకేలోని కియోస్కు ద్వారా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను ఆర్డర్ బుక్ చేసిన 48 గంటల్లోనే రైతులకు అందజేయటం అభినందనీయ మన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించేలా సహకరించేందుకు అగ్రి ల్యాబ్స్ కూడా ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీమతి పూనం మాలకొండయ్య, ఎమ్మెల్యే కొలుసు పార్థసారధి, ఏపీ అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ వి. బ్రహ్మానందరెడ్డి, కలెక్టర్ రంజిత్, వ్యవసాయ శాఖ ప్రత్యేక కమీషనర్ చేవూరు హరికిరణ్, జేసీ మహేష్, జెడ్పీ చైర్‌పర్సన్ హారిక తదితరులు పాల్గొన్నారు.

**సాగు సులభమైంది..** నేను ఐదు ఎకరాల్లో వరి సాగు చేశా. ఆర్బీకే ద్వారా ధాన్యం విక్రయించగా.. 21 రోజుల్లోనే డబ్బులను నా బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది. ఆర్బీకేలు పెట్టిన తర్వాత సాగు సులభమైంది. పంట నమోదు నుంచి అమ్మకం వరకు అన్నింటా ఆర్బీకే సిబ్బంది సాయం చేస్తున్నారు.

**–పి. కృష్ణవేణి,** మహిళా రైతు, మద్దూరు

**ఆర్బీకేలు రైతుల పాలిట వరం..** ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించడమే కాకుండా ఆర్బీకేలు ఏర్పాటు చేసి సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, పంట నమోదు, విక్రయాలకు ఎంతో సాయం చేస్తోంది. ఆర్బీకేలు రైతుల పాలిట వరంగా మారాయి. ఏ సమస్య వచ్చినా సిబ్బంది పరిష్కరిస్తున్నారు.

**–వణుకూరు కోటయ్య,** కౌలు రైతు, వణుకూరు




రైతు భరోసా కేంద్రంలో పొలంబడి విధానం పరిశీలిస్తున్న గవర్నర్ శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్

**"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"**

# వ్యవసాయ సేవల్లో విప్లవాత్మక మార్పులు




రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకే) వ్యవస్థ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటూ.. దేశానికి రోల్ మోడల్‌గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిలించిందని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఆఫ్ ది యునైటెడ్ నేషన్స్ – ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (FAO-ICAR), ఆంధ్రప్రభుత్వం సంయుక్త ఆధర్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి, రైతులను ఆదుకోవడానికి సుస్థిర వ్యవసాయ పద్ధతులను అనుసరించడంపై రాష్ట్రస్థాయిలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులకు మంత్రి కాకాణి జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.

అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ప్రధానంగా వ్యవసాయాధారిత రాష్ట్రమని, 62% జనాభా వ్యవసాయం సంబంధిత కార్యకలాపాలలో నిమగ్నమై ప్రధాన వృత్తిగా ఉన్నారని తెలిపారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు, రైతు సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని... ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ప్రత్యేకించి రైతుల కోసం వైఎస్సార్ రైతు భరోసా – పి.ఎం. కిసాన్ పథకం కింద సంవత్సరానికి రూ.13500/- ఆర్థిక సహాయం.. కౌలు రైతులకు కూడా అందజేస్తున్నామన్నారు. మత్స్యకార భరోసా, ఉచిత విద్యుత్ సరఫరా, ఉచిత పంట బీమా (రైతుల కోసం ప్రభుత్వం ప్రీమియం చెల్లిస్తుంది), వడ్డీ లేని పంట రుణాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టాలకు ఇన్‌పుట్ సబ్సిడీ, సబ్సిడీ విత్తనం సరఫరా, పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించుట, రూ. 3000 కోట్లు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో దేశానికే తలమానికంగా ఉన్న రైతు భరోసా కేంద్రాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మానస పుత్రిక అని, నేడు వ్యవసాయ సేవల పంపిణీ, విస్తరణలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయని మంత్రి అన్నారు. నీతి అయోగ్, ఆర్బీఐ, నాబార్డు, ఐసీఏఆర్ వంటి అనేక జాతీయ స్థాయి అపెక్స్ సంస్థలు.. తమిళనాడు, కేరళ, తెలంగాణ వంటి ఇంతర రాష్ట్రాలు ఆర్.బి.కె.ల సేవలను మెచ్చుకున్నాయని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం రైతులకు గొప్ప ప్రయోజనం చేకూరుతుందని, వ్యవసాయరంగం సాంకేతికతతో రైతులకు వారి ఆదాయ స్థాయిలను పెంపొందించడంలో సహాయపడుతుందని మంత్రి ఆకాంక్షించారు. పర్యావరణపరంగా సురక్షితమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయడానికి మంచి వ్యవసాయ పద్ధతులను అవలంబించడంలో రైతులకు సహాయపడతాయన్నారు. ఇందుకోసం 'వైఎస్సార్ పొలంబడి' కార్యక్రమం నిర్వహించడం ద్వారా రైతుల్లో అవగాహన కల్పిస్తున్నా మన్నారు.

వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీమతి పూనం మాలకొండయ్య మాట్లాడుతూ.. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని ప్రాధాన్యత రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోందన్నారు. రైతుల జీవనోపాధికి అనువుగా విధానాలను రూపొందిస్తూ.. రైతులకు అదనపు లబ్ధి చేకూర్చే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలో గత మూడేళ్లలో వ్యవసాయ రంగంలో ప్రభుత్వం తీసుకొచ్చిన వినూత్న కార్యక్రమాలతో పాటు 'వైఎస్సార్ పొలంబడి', ద్వారా వివిధ పంటల్లో సాగు ఖర్చు 10 నుంచి 20 శాతం తగ్గిందని, అదే నిష్పత్తిలో పంట దిగుబడులు పెరిగి రైతుకు నికర ఆదాయం చేకూరిందని ఆమె అన్నారు.

వ్యవసాయ శాఖ స్పెషల్ కమీషనర్ చేవూరు హరికిరణ్ మాట్లాడుతూ మంచి వ్యవసాయ పద్ధతులను రైతులు అలవాటు చేసుకోవాలని కోరారు.

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056152 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**

# వ్యవసాయానికి డ్రోన్లు

## వినియోగానికి రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వాలి - కేంద్రాన్ని అభ్యర్థించిన రాష్ట్రం




వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం చాలా కీలకంగా మారింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఎప్పటికప్పుడు రైతులకు చేరువ చేయాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారి ఆశయం. ఇందులో భాగంగా వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నారు. రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. రాష్ట్రంలోని అన్ని ఆర్బీకేల్లో 10 వేల డ్రోన్లను దశల వారీగా రాయితీపై సరఫరా చేసి, వాటి నిర్వహణపై గ్రామీణ యువతకు డ్రోన్ పైలట్ శిక్షణ ఇవ్వాలని యోచిస్తున్నారు. దీనివల్ల దాదాపు 20 వేల మంది గ్రామీణ యువతకు ఉపాధి లభిస్తుందని ముఖ్యమంత్రి వర్యుల యోచన. ఇందుకు వ్యవసాయ బడ్జెట్‌లో ప్రతిపాదనలు కూడా చేశారు.

ఈ నేపథ్యంలో మే 2న న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ నరేంద్రసింగ్ తోమర్ అధ్యక్షతన కిసాన్ డ్రోన్‌ల ప్రచారం, వినియోగంలో ఎదురయ్యే సవాళ్లు ముందుకెళ్లాల్సిన ఆవశ్యకతపై జాతీయ స్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున పాల్గొన్న వ్యవసాయ శాఖ స్పెషల్ కమీషనర్ శ్రీ చేవూరు హరికిరణ్ పలు కీలకాంశాలు చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు కావాల్సిన సేవలన్నిటిని ఒకేచోట 10,778 రైతు భరోసా కేంద్రాల (గ్రామ స్థాయిలో) ద్వారా అందిస్తోందని గుర్తు చేశారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద వీటిలోని కమ్యూనిటీ హైరింగ్ కేంద్రాలు (సీహెచ్‌సీలు) ఏర్పాటు చేసిన విషయాన్ని సదస్సులో తెలిపారు.

వ్యవసాయంలో డ్రోన్ల వాడకం రైతులకు అనంత ప్రయోజనాలు చేకూరుస్తుందని, పెట్టుబడి వ్యయం గణనీయంగా తగ్గించగలదని స్పెషల్ కమీషనర్ హరికిరణ్ తెలిపారు. పురుగు మందులు, ఎరువుల వాడకం పరిమితం కావడం వల్ల రైతుకు లబ్ది చేకూరుతుందని తెలిపారు. డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహించ

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

దానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని కోరారు. సదస్సులో చర్చించిన ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి:

**డ్రోన్** అంటే మానవరహిత గాలిలో ఎగిరే వాహనం లేదా రిమోట్‌తో నడిచే రోబో. వ్యవసాయంలో దీనివాడకం వల్ల ప్రయోజనాలు అనంతం. భూసార పరీక్ష మొదలుకుని విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు, సూక్ష్మపోషకాల పిచికారి, పంట దిగుబడుల అంచనా, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం గణన వంటి అనేక ప్రయోజనాలున్నాయి. ముఖ్యంగా పది నిముషాల్లోనే ఒక ఎకరం మొత్తం మందులు పిచికారీ చేయగలదు. అలా రోజు మొత్తంలో 30-35 ఎకరాల వరకు మనం అన్ని పనులు చేసుకోవచ్చు. పురుగు మందులు, ఎరువులు, సూక్ష్మపోషకాల వృధాను అరికట్టడమే కాక వాటి వాడకాన్ని కూడా 50 శాతం వరకు తగ్గించవచ్చు. రైతులపై ప్రత్యక్షంగా రసాయనాల ప్రభావం ఉండదు.

- ఈ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా కృషి విజ్ఞాన కేంద్రాలు, రాష్ట్ర వ్యవసాయ వర్సిటీలు, జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి స్థాయిలో వీటిని మంజూరు చేసి, అక్కడే శిక్షణ, పరిశోధన సౌకర్యాలు కల్పించాలి. శాస్త్రవేత్తలు, ఇతర సాంకేతిక సిబ్బందికి శిక్షణ ఇప్పించాలి. ఇందుకు తగిన ప్రదర్శన, శిక్షణ వీడియోలను కె.వి.కె.లకు సమకూర్చాలి.
- రాయితీ, రుణ సౌకర్యాల విషయాలపై స్పష్టమైన మార్గదర్శకాలుండాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే సీహెచ్‌సీలు నెలకొల్పినందున డ్రోన్లను కూడా అందులో చేర్చాలి. డ్రోన్లకు రుణాల మంజూరు విషయంలో బ్యాంకులకు మార్గదర్శకాలు జారీ చేయాలి.
- గ్రామీణులకు స్థానికంగా ఉపాధి లభించే అవకాశాలు ఉన్నందున కేంద్ర పౌర విమానయాన శాఖ ఆమోదించిన సంస్థల నుంచి పదోతరగతి పాసైన యువకులకు శిక్షణ ధ్రువపత్రం జారీ అవకాశం కల్పించాలి.
- రూ.4 లక్షలు లేదా 40 శాతానికి తగ్గకుండా డ్రోన్ల ధరలో రైతులకు రాయితీ కల్పించాలి.

డ్రోన్ల కొనుగోలుకు యువతకు 100 శాతం ఆర్థిక సాయం రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 75 శాతం చేసే విధంగా పరిశీలించాలి. డ్రోన్ల నిర్వహణ ఖర్చులకు హెక్టారుకు రూ. 3 వేలుగా నిర్ణయించాలి. వ్యవసాయ పట్టభద్రులకు 50 శాతం, (రూ.5 లక్షల పరిమితి) మిగిలిన రైతు ఉత్పత్తి సంఘాలు, ఇతర సహకార సంఘాలకు 40 శాతం రాయితీ ఇవ్వాలి. ప్రస్తుతమున్న సీహెచ్‌సీల్లో డ్రోన్లకు అవకాశం కల్పించడం వల్ల అవి మరింత ప్రయోజనకరంగా మారతాయి. ప్రస్తుతం పౌరవిమానయాన శాఖ ఆమోదించిన డ్రోన్లు ఎక్కడా లేవు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన డ్రోన్ల పైలెట్ శిక్షణ సంస్థలు లేవు. ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి శిక్షణ అనుమతి ప్రస్తుతం పౌర విమానయాన శాఖ వద్ద పరిశీలనలో ఉంది.

వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఒక అడుగు ముందుకు వేసినందున డ్రోన్ల పైలెట్ శిక్షణ, సీహెచ్‌సీల్లో డ్రోన్లకు అనుమతి, సైన్స్ గ్రాడ్యుయేట్లకు, ఆసక్తి ఉన్న రైతులకు శిక్షణ వంటి అంశాల్లో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి అనుమతులు మంజూరు చేసి సహకరించాలని కమీషనర్ హరికిరణ్ కోరారు.

## ప్రతి మండలానికి 6 ట్రాక్టర్లు

### వ్యవసాయశాఖ స్పెషల్ కమీషనర్ హరికిరణ్

రైతుల గ్రూపుల ఆధ్వర్యంలో నిర్వహించే యంత్ర సేవాకేంద్రాల ద్వారా సామాన్య రైతులకు అందుబాటులో ఉండేలా ప్రతి మండలానికి తొలివిడతలో కనీసం 6 ట్రాక్టర్లను సమకూర్చేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ శాఖ స్పెషల్ కమీషనర్ చేవూరు హరికిరణ్ ఆదేశించారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో హరికిరణ్ మాట్లాడుతూ.. తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 3,972 ట్రాక్టర్ల పంపిణీ చేయబోతున్నామన్నారు. ధరలో 50 శాతం మొత్తాన్ని రైతు గ్రూపులు బ్యాంకుల్లో జమ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద నాలుగో ఏడాది తొలి విడత ఆర్థిక సాయాన్ని మే 16న ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం పరిధిలోని గణపవరంలో జరిగిన కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేశారని తెలిపారు. గ్రామసభల ద్వారా గుర్తించిన కౌలు రైతులకు సాగు ధ్రువీకరణ హక్కు పత్రాలు జారీ చేయాలన్నారు. కొత్త జిల్లాల్లో జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండళ్ల ఏర్పాటును పూర్తి చేసి ప్రతినెలా తొలి శుక్రవారం భేటీ జరిగేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు.

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056153 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**

# తక్కువ వ్యయం ఎక్కువ లాభం చిరుధాన్యాల సాగు



ఇటీవల చిరుధాన్య పంటలపై అవగాహన పెరగడం వలన రైతులు చిరుధాన్యపంటల సాగు చేస్తున్నారు. ఈ పంటలు ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని ఆహార భద్రతతో పాటు పోషణ భద్రతను సాధించడానికి ఉపయోగపడుతాయి. ఖరీఫ్‌లో వర్షాధారంగా ఈ పంటలనుసాగు చేసి అధిక దిగుబడిని పొందడానికి పాటించవల్సిన ముఖ్యమైన సూచనలు.

## జొన్న

**విత్తు కాలము :** జూన్ – జూలై

**రకాలు :** పి.యస్.వి. 1, పాలెం 2, C.S.V. 10, C.S.V.11, C.S.V. 13, C.S.V. 15, శ్రీశైల హైబ్రిడ్స్ : C.S.H. 10, C.S.H. 11, C.S.H.14 , C.S.H.16, C.S.H. 18, C.S.H. 21 C.S.H. 13, C.S.H. 23, C.S.H. 25 మరియుC.S.H. 30,

**విత్తన మోతాదు :** ఎకరాకు 4 కిలోలు

**విత్తన శుద్ధి :** కిలో విత్తనానికి 3 గ్రా॥ల థైరమ్ లేదా కాప్టాన్‌తో విత్తిన శుద్ధి చేయాలి.మొవ్వ ఈగను నివారించుకోవడానికి థయోమిథాగ్జమ్‌మందును (3 గ్రా/కిలో విత్తనానికి) కలిపి విత్తన శుద్ధి చేయాలి.

**విత్తన దూరం :** విత్తనాన్ని వరుసల మధ్య 45 సెం.మీ. మొక్కల మధ్య 10–12 సెం.మీ. దూరం ఉండేలా విత్తాలి.

**ఎరువులు :** ఆఖరి దుక్కిలో ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువునుపొలంలో వేసి కలియదున్నాలి. ఎకరానికి 70 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌లను వేయాలి. భాస్వరం, పొటాషియం ఎరువులను మొత్తం విత్తేటపుడు వేసుకోవాలి. నత్రజని ఎరువును రెండు సమభాగాలుగా చేసుకొని సగభాగం విత్తేటపుడు. మిగిలిన సగభాగం పైరు మోకాలు ఎత్తు దశలో ఉన్నపుడు వేయాలి.

**అంతర పంటలు :** జొన్న పంటతో కంది/ అలసంద/ ప్రొద్దు తిరుగుడు/శెనగ పంటలను 2 : 1 నిష్పత్తిలో సాగుచేయవచ్చు.

**కలుపు నివారణ అంతరకృషి :** అట్రాజిన్ 50% పొడి మందును ఎకరాకు 800 గ్రా॥ చొప్పున 250 లీటర్ల నీటిలో కలిపి విత్తిన వెంటనే లేదా 2 రోజుల్లోపు తడి నేలపై పిచికారి చేయాలి. విత్తిన 25–30 రోజులకు గుంటక లేదా దంతితో అంతరకృషి చేయాలి.

**సస్యరక్షణ : మొవ్వతొలుచు ఈగ :** నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకు 10 కిలోల చొప్పున విత్తేటపుడుసాళ్ళలో వేయాలి. 14, 21 రోజుల మొక్కల పై థయోడికార్బ్ 1.5 గ్రా॥లీటరు నీటికి లేదా లామ్డాసైహలోత్రిన్ 2 మి/లీ. నీటికి కలుపుకొని పిచికారీ చేయాలి.

**కాండం తొలుచు పురుగు :** నివారణకు విత్తిన 25–35రోజులలోపు 2 మి.లీ. మెటాసిస్టాక్స్ 25 ఇ.సి మందును లీటరునీటికి చొప్పున కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి.నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకు 10 కిలోల చొప్పున విత్తేటపుడుసాళ్ళలో వేయాలి.

## రాగి

**విత్తు కాలము :** జూన్ – జూలై

**రకాలు :** వకుళ, తిరుమల, సువర్ణముఖి, వేగావతి, ఇంద్రావతి, గౌతమి

**విత్తన మోతాదు :** నాటే పద్ధతికి ఎకరాకు 3 కిలోల విత్తనంతో 5 సెంట్లలో పెంచిన నారు సరిపోతుంది. ఎకరాకు వెదజల్లే పద్ధతిలో 4 కిలోల విత్తనం కావాలి.

**విత్తన శుద్ధి :** కిలో విత్తనానికి 2 గ్రాముల ట్రైసైక్లోజోల్ 75% W.P మందును కలిపి విత్తన శుద్ధిచేసినచో తొలిదశలో అగ్గి తెగులు రాకుండా నివారించవచ్చు.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



**విత్తుదూరం :** వరుసల మధ్య 20 సెం.మీవరుసలో మొక్కల మధ్య 10సెం.మీ. దూరంలో విత్తాలి

**ఎరువులు :** ఆఖరి దుక్కిలో ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువును పొలంలో వేసి కలియదున్నాలి. ఎకరానికి 52 కిలోల యూరియాను, 100 కిలోల సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్ మరియు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌లను ఎకరాకు పొలానికి వేయాలి. నత్రజని ఎరువును రెండు సమభాగాలుగా చేసి సగభాగం నాటే రోజు, మిగిలిన సగ భాగం నాటిన 30 రోజులకుపైపాటుగా వేయాలి.

**అంతర పంటలు :** రాగి పంటను, 8:2 నిష్పత్తితో కంది/ చిక్కుడు/ ప్రొద్దుతిరుగుడు/ శెనగ వంటి పైర్లతో అంతర పంటగా సాగుచేయవచ్చు.

**కలుపు నివారణ, అంతరకృషి :** విత్తనం వేసేటప్పుడు లేదా నారు నాటిన తరువాత పెండిమిథాలిన్ 30% కలుపుమందు ఎకరాకు 600మి.లీ.మందును 200 లీటరు నీటిలో కలిపి (3 మి.లీ./లీ. నీటికి) పిచికారి చేసి కలుపును నివారించవచ్చు. నాటిన 25-30 రోజులకు వెడల్పాకు కలుపు మొక్కల నిర్మూలనకు ఎకరాకు 400 గ్రాముల 2-4 డి సోడియం సాల్ట్ 80% పొడిమందును 200 లీటరు నీటిలో కలిపి (2 గ్రా॥ /లీ.) కలుపు మొక్కలపై పిచికారి చేయాలి.

**సస్యరక్షణ : అగ్గి తెగులు:**నివారణకు మచ్చలు కనిపించినప్పుడు లీటరు నీటికి 0.5 గ్రా॥ల ట్రైసైక్లోజోల్ 75% డబ్ల్యు.పి. మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. నారునాటే ముందు బైటాక్స్ మందును 3 గ్రా॥ లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణంలో నారును ముంచిశుద్ధి చేసి నాటుకుంటే పంటను మొదటి దశల్లో ఆశించే తెగుళ్ళ నుంచి కాపాడుకోవచ్చు. వెదజల్లే విత్తే ముందు 2 గ్రా. ట్రైసైక్లోజోల్ 75% W.P. మందును కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. **గులాబి రంగు పురుగు :** పురుగు ఆశించినప్పుడు లీటరు నీటిలో 2 మి.లీ. మెటాసిస్టాక్ 25 ఇ.సి.మందును కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి.

## కొర్ర

**విత్తు కాలం :** జూన్ - జూలై

**రకాలు :** సూర్యనంది, S.I.A. 3085, S.I.A. 3156, గరుడ, రేనాడు

**విత్తన మోతాదు :** ఎకరాకు 3-4 కిలోలు

**విత్తన శుద్ధి :** ఒక కిలో విత్తనానికి 2 గ్రా॥ కార్బండజిమ్‌తో విత్తన శుద్ధి చేయాలి.

**విత్తుదూరం :** వరుసల మధ్య 20 సెం.మీవరుసలో మొక్కల మధ్య 10 సెం.మీ. దూరంలో విత్తాలి.

**ఎరువులు :** ఆఖరి దుక్కిలో ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువును పొలంలో వేసి కలియదున్నాలి. 18 కిలోల యూరియా, 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ విత్తేటపుడు వేసుకోవాలి. మరో 18 కిలోల యూరియాను విత్తిన 30రోజులకు పైపాటుగా వేయాలి.

**అంతర పంటలు :** కొర్ర పంటతో వేరుశెనగ పంటను 2:1 వరుస నిష్పత్తిలో, సోయాచిక్కుడు/ ప్రత్తి / కంది పంటలను 5:1 వరుస నిష్పత్తిలో సాగుచేయవచ్చు.

**కలుపు నివారణ, అంతరకృషి :** ఐసోప్రొట్యూరాన్ మందును ఎకరాకు 400 గ్రా॥ (2 గా॥ లీ. నీటికి) విత్తిన రెండు రోజులలోపు నేలపై పిచికారి వేయాలి. విత్తిన 20 రోజుల తర్వాత సాళ్ళలో గొర్రుతో ఎడసేద్యం చేయడం వలన కలుపు మొక్కలు రాకుండా నివారించవచ్చును.

**సస్యరక్షణ : అగ్గి తెగులు:**నివారణకు కాప్టాన్ లేదా థైరమ్‌తో 3 గ్రా/ కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధిచేయాలి. లీటరు నీటికి కార్బండజిమ్ 1 గ్రా॥ లేదా మాంకోజెబ్ 2.5 గ్రా॥ వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేయాలి.**వెర్రికంకి తెగులు:**నివారణకు 1 గ్రా॥ థైరమ్ లేదా కాప్టాన్ లేదా మెటలాక్సిల్ కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేయాలి. లీటరు నీటికి మెటలాక్సిల్ 1 గ్రా॥ లేదా మాంకోజెబ్ 2.5 గ్రా॥ కలిపి పంటపై పిచికారీచేయాలి.

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**

# సజ్జ

**విత్తు కాలము :** జూన్ – జూలై

**కాంపోజిట్ రకాలు :**I.C.T.P. 8203 , I.C.T.P. 221రాజ్ 171, A.B.V. 04**హైబ్రిడ్ రకాలు:**H.H.B.67, H.H.B. 121 I.C.M.H

**విత్తన మోతాదు :** ఎకరాకు 1.6 కిలోలు

**విత్తన శుద్ధి :** విత్తనాలను 2% (20 గ్రా.ఉప్పు లీటరు నీటికి) కిలో విత్తనానికి 3 గ్రా॥ల చొప్పునథైరమ్‌ను కలిపి విత్తనాన్ని శుద్ధి చేయాలి.

**విత్తుదూరం :** వరుసల మధ్య 45 సెం.మీ వరుసలో మొక్కల మధ్య 12–15 సెం.మీ. దూరంలోవిత్తాలి.

**ఎరువులు :** ఆఖరి దుక్కిలో ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువును పొలంలో వేసి కలియదున్నాలి. ఎకరానికి 52 కిలోల యూరియా, 75 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 14 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌లను ఒక ఎకరాకి వేయాలి. మొత్తం భాస్వరం, పొటాషియం ఎరువులను విత్తే రోజు వేయాలి. నత్రజనిఎరువును రెండు సమ భాగాలుగా చేసిఒక సగభాగం విత్తేటపుడు, మిగిలిన సగభాగం విత్తనం 30 రోజులకు వేయాలి.

**అంతర పంటలు :** సజ్జ పంటతో కంది/ సోయాచిక్కుడు/ ప్రొద్దుతిరుగుడు/ వేరుశనగ పంటలను 2 : 1 వరుస నిష్పత్తిలో సాగుచేయవచ్చు.

**కలుపు నివారణ అంతరకృషి :** అట్రాజిన్ 50% పొడి మందును ఎకరాకు 600 గ్రా॥ చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి తడినేలపై పిచికారి చేస్తే కలుపు మొక్కలను నివారించవచ్చు. విత్తిన 25–30 రోజులకు గుంటక లేదా దంతితో అంతరకృషి చేయాలి.

**సస్యరక్షణ : వెర్రితెగులు :** నివారణకు కిలో విత్తనానికి 6 గ్రా॥ మెటలాక్సిల్ (అప్రాన్) 35 ఎస్.డి మందును కలిపి విత్తుకోవాలి. పంటలో తెగులు తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు 2 గ్రా॥ మెటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి. విత్తిన 21 రోజుల తర్వాత లీటరు నీటికి 1 గ్రా॥ రిడోమిల్ మందును కలిపి పిచికారి చేయాలి.**త్రుప్పు లేదా అగ్గి తెగులు:**ఈ తెగుళ్ళు ఎక్కువగా ఆశించినపుడు లీటరు నీటికి 2.5 గ్రా॥ మాంకోజెబ్ లేదా 1 గ్రా॥ల కార్బండజిమ్ చొప్పున కలిపి పైరుపై పిచికారి చేయాలి.

---

**డా॥ యల్. మాధవీ లత, డా॥ టి.యం. హేమలత,**
**డా॥ యం. శాంతి ప్రియ, డా॥ యం. హేమంత్ కుమార్**
వ్యవసాయ పరిశోధన స్థానము, పెరుమాళ్ళపల్లె – 517 505


రాగులు


కొర్రలు


వరిగలు


ఆరికలు


సామలు


ఊదలు

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# టమాటోలో బుడిపెల కథ తెలుసా...?

టమాటో కాండం పైన కొన్నిసార్లు చిన్న చిన్న బుడిపెలు గమనిస్తూ వుంటాము. ఇవి ఎందుకు ఏర్పడతాయి వీటి వల్ల మొక్కలకు ఏమైనా హాని కలుగుతుందా అని చాలా మంది రైతులు సందేహపడుతుంటారు. వీటి గురించి తెలుసుకుందాం.

టమాటో మొక్కల కాండం పైన, ముఖ్యంగా నేలకు దగ్గరగా వున్నభాగంలో వందల సంఖ్యలో చిన్న చిన్న బుడిపెలు (కణితలు) ఏర్పడి వాటినుంచి సన్నని కేశాలు బయటకు వచ్చివుంటాయి. కాండము నేలను తాకినపుడు లేదా కాండం మొదలుకు మట్టి మిశ్రమాన్ని ఎగదోసినప్పుడు ఈ కేశాలు పూర్తి వేర్లుగా మారుతాయి. వీటిని ప్రాథమిక వేరు మూలాలు (రూట్ ఇనిషియల్స్) అని కూడా పిలుస్తారు. సాధారణంగా వేరువ్యవస్థ అభివృద్ధి చెందే క్రమంలో సహజంగా బుడిపెలు ఏర్పడడం ప్రాథమిక దశగా పరిగణిస్తారు. ఈ వేరు బుడిపెలు చూడడానికి ఆకర్షణగా ఉండకపోయినా వీటివల్ల మొక్కలకు ఎటువంటి హాని లేదు.

## వేరు బుడిపెలు ఎప్పుడు ఏర్పడతాయి:

టమోటా మొక్కలకు నీటి ప్రసరణ మరియు పోషకాల ప్రసరణకు ఆటంకం కలిగి మొక్కలు ఒత్తిడికి గురి అయినప్పుడు కొమ్మల చివరల్లో అక్జిన్ అనే హార్మోన్ల ప్రసరణ కూడా నిలిచిపోయి కొమ్మలో నిల్వ వుండినప్పుడు, ఇవి వేర్లకు సంకేతాలను పంపి నప్పుడు ఈ వేరు బుడిపెలు ఏర్పడతాయి.

కాండం లోపలి భాగంలో గాయాలు అయినప్పుడు, కణజాలం పెరుగుదల అడ్డదిడ్డంగా వున్నపుడు, నేలలోఅధిక తేమ తడి వాతావరణం వున్నపుడు, అతిగా నీటిపారుదల చేసినప్పుడు, మురుగు నీటి సౌకర్యం సరిగా లేనపుడు, వేరుకుళ్ళుఆశించే శిలీంద్రాలు, ఇతర కారణాలవల్ల వేర్లు దెబ్బతినప్పుడు మొక్కలలో నీటి ప్రసరణ సరిగా ఉండదు. అంతేకాకుండా మొక్కల వేర్లుకు నీరు ఎంత అవసరమో గాలి కూడా అంతే అవసరం. అయితే కొన్నిసార్లు మొక్కలకు నీటి తడులు ఎక్కువగా ఇచ్చిన, అధిక వర్షాలు, సరియైన మురుగు నీటి సౌకర్యం లేనప్పుడు మొక్కల వేర్లుకు గాలి అందక శ్వాసక్రియ నిలిచిపోయి మొక్కలు ఉక్కిరి బిక్కిరి అవుతాయి. ఇటువంటి పరిస్థితుల నుంచి బయట పడడానికి మొక్కలు కాండం పైన వేరు బుడిపెలను ఏర్పరుచుకొని వాటి ద్వార గాలిని పీల్చుకుంటాయి. ఈ బుడిపెలు సాధారణంగా కాండం రంగులోనే వుంటాయి కానీ కొన్ని సార్లు తెల్లగా వుండి ఆ తరువాత గోధుమ రంగుకు మారుతాయి.

## వేరు బుడిపెలను ఎలా నియంత్రించాలి:

ఈ వేరు బుడిపెల వల్ల మొక్కలకు ఎలాంటి హాని లేకపోయినా కొన్ని సార్లు మొక్కలలోని ఇతర సమస్యలకు సంకేతంగా కూడా ఈ వేరు బుడిపెలు ఏర్పడతాయి కాబట్టి రైతులు వీటి ఉధృతి మరి ఎక్కువగా వుంటే మాత్రం మొక్కలలో వేరుకుళ్ళ లక్షణాలు ఏమైనా ఉన్నాయా నీటి పారుదల సక్రమంగా వుందా అని జాగ్రత్తగా పరిశీలించవలసివుంటుంది. ఒక్కొక్క సారి కలుపు మందులను పిచికారి చేసినపుడు అందులోని కొన్ని రసాయనాలు అక్జిన్ హార్మోను లాగా అనుకరించడం వల్ల కూడా ఈ బుడిపెలు ఏర్పడుతాయి. కనుక మొక్కలకు దగ్గరగా కలుపు మందులను పిచికారి చేయకుండా మరియు తగు మోతాదులో నీటిని అందిస్తూ, మురుగు నీటి సౌకర్యం కల్పిస్తే అయితే మొక్కల వేర్లకు గాలి ప్రసరణ బాగా వుండి వీటి ఉధృతి తగ్గుతుంది.

టమాటో మొక్కల కాండం పైన వేరు బుడిపెలు



టమాటో మొక్కల కాండం పైన వేరు బుడిపెలు



డా. సి. మధుమతి, ఇ.కే. నాయక్, డా.యం.కవిత,
డా.యల్.రంజిత్ కుమార్, డా. బి. ప్రతాప్, నిమ్మ, చీనీ
పరిశోధన స్థానం, పెట్లూరు, వెంకటగిరి, తిరుపతి జిల్లా

"చీడపీడలపై మీ సందేహాలను 8331056028 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# లోతు దుక్కులతో ప్రయోజనాలెన్నో...!

లోతు దుక్కుల వల్ల నేలలోని నీరు ఇంకని పొరలు తొలిగిపోయి నీరు ఇంకే గుణం పెరుగుతుంది. దీనివల్ల కురిసిన వర్షపు నీరు అక్కడికక్కడే నేలలోకి ఇంకి నీరు పరిరక్షించబడి భూగర్భజలాలు పెరుగుతాయి. అంతే కాకుండా నేల కోతను ఆపి నేలను, భూసారాన్ని కూడా సంరక్షిస్తుంది. వేసవిలో పగలు వేడి తాపానికి, రాత్రి చల్లదనానికి నేల గుల్లగా తయారవడం వల్ల నేల యొక్క ఆకృతి వృద్ధి చెందుతుంది. దీనివల్ల పంటకాలంలో మొక్కల వేర్లు నేల లోపలి పొరలలోకి వెళతాయి. అంతేకాకుండా నేలలోని గాలి శాతం పెరిగి సూక్ష్మజీవుల సంఖ్య వృద్ధి చెంది పంట యొక్క సేంద్రియ వ్యర్థాలు పూర్తిగా, తొందరగా కుళ్లిపోయి భూసారం పెరుగుతుంది. వర్షాధార పంటలలో తక్కువ వర్షపాతం నమోదు అయినప్పుడు, పంట యొక్క వేర్లు లోతుగా ఉండటం వలన నేల లోపలి పొరలలోని తేమను వినియోగించుకొని బెట్టను తట్టుకునే శక్తి చేకూరుతుంది. వేసవిలో దున్నటం వల్ల నేల పొరలలో ఉన్నటువంటి పురుగుల యొక్క కోశస్థ దశలు బహిర్గతం అవ్వడంతో ఎండ వేడికి చనిపోతాయి కలుపు విత్తనాలు కూడా వేడికి నశించిపోతాయి. దీనివల్ల ఆ తరువాతి పంటకాలంలో కలుపు మందులకు, క్రిమిసంహారక మందులకు పెట్టుబడి తగ్గిపోతుంది. వేసవిలో లోతుదుక్కులు చేసుకోవడం వల్ల జూన్ నెలలో తొలకరి వర్షాలు మొదలైన వెంటనే పంట విత్తుకోవడం సులభమవుతుంది. వర్షాధారిత మెట్ట వ్యవసాయంలో రైతులు ఈ లాభాలు పొందడానికి వేసవిలో లోతుదుక్కులు చేసుకోవటం తప్పనిసరి.

## దుక్కి దున్నే యంత్రాలు :

### 1. రెక్క నాగలి (M.B. PLOUGH) :

రెక్క నాగలి అతి ముఖ్యమైన దుక్కిని దున్నడానికి రూపొందించబడిన నాగలి. రెక్క నాగలిని ఎడ్లతో గాని ట్రాక్టరుతో గాని లాగినపుడు నాగలి ముందరి కర్రు భాగం నేలలో నిర్దేశించబడిన (నాగలి పరిమాణాన్ని బట్టి) లోతుకు దిగి ఆ పై మట్టి పెళ్ళను సమర్ధ వంతంగా భూమి నుండి వేరుచేస్తుంది. అలా వేరుచేయబడిన మట్టి పెళ్ళను నాగలిరెక్కపైకి పంపి పొడిగా చేస్తుంది. ఇంతేకాక పై రెక్క యొక్క వంపువలన మట్టి పెళ్ళను పూర్తిగా తిప్పి ప్రక్కకు వేస్తుంది.



ఇది సుమారు 30-60 సెం.మీ. లోతు వరకు దున్ని నాగలి పరిమాణాన్ని బట్టి దుక్కిని పొందవచ్చు.

దీనితో దున్నిన దుక్కి నాణ్యత ఎడ్లతో నడిపే చెక్కనాగలితో లేదా ట్రాక్టరుతో నడుపబడే కల్టివేటరుతో వచ్చే నాణ్యతతో పోలిస్తే మూడు రెట్లు హెచ్చుగా ఉంటుంది. ఇదే కాకుండా రెక్క నాగలిలో ఉండే రెక్కను మన అవసరాన్ని బట్టి అనగా కలుపు బెడద ఎక్కువగా ఉన్న చోట కలుపు మొక్కలను పూర్తిగా తిరగ తిప్పడానికి, లేదా పంట అవశేషాలు ఉండే పొలాన్ని బాగా పొడి చేయడానికి, బంకమన్ను ఉన్న పొలంలో నాణ్యమయిన పొలం తయారీకి నిర్ణీత రెక్కను మార్చి అధిక ఫలితాన్ని పొందవచ్చును.

ఇలా చేయడం వలన పనిముట్లకు వాడే ఎడ్లు లేదా ట్రాక్టర్ల శక్తి సామర్థ్యాలను సమర్థవంతంగా వాడవచ్చును. చల్కా భూములలో పై పొర గట్టి పడినప్పుడు.

ఈ పనిముట్టు బాగా ఉపయోగపడుతుంది. 35 హెచ్.పి. ట్రాక్టరుతో ఈ పరికరాన్ని వాడి రెండు గంటలలో 1-1.5 ఎకరాలను దున్నవచ్చును.

### 2. సబ్ సాయిలర్ లేదా చిసల్ ప్లౌ (SUB SOILER):

వ్యవసాయ పొలాలను సంవత్సరం పొడవునా రెండు లేదా మూడు పంటలను పండించడానికి ఎడ తెరపిలేకుండా వాడడం వలన పొలంలోని పై పొరలలో పోషకాలు తగ్గి క్రమేపి పంట దిగుబడులు తగ్గిపోవడం ప్రతి రైతు గమనించి ఉంటారు . ఇలా తగ్గిపోవడానికి గల ముఖ్యమైన కారణాలలో దుక్కిని లోతుకు దున్నకపోవడం. లో దుక్కి క్రిందనున్న గట్టి మట్టి పొరను ఛేదించడం వలన క్రమేణా

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



పై మట్టిలో కలిసి మొక్కకు కావలసిన పోషకాలను సమర్ధవంతంగా ఇవ్వగలుగుతాయి. ఇలా పొలాన్ని అతి లోతుగా దున్నేందుకు రూపొందించబడినదే "సబ్ సాయిలర్" లేదా "చిసిల్" నాగలి. ఇది ఒకటి లేదా మూడు ధృఢమైన కఠ్రులచే నిర్మించబడిన నాగలి. దీనిని ఉపయోగించి దుక్కిని అతి లోతుగా అనగా 60 నుండి 90 సెం. మీ. లోతు వరకు దున్నవచ్చును. ఈ నాగలిని మూడు లేదా నాలుగు సంవత్సరాలకు ఒక మారు ఉపయోగించి దుక్కిని అతిలోతుగా దున్నడం వలన నేల క్రింది భాగంలోని గట్టిపొరను (హార్డ్ ప్యాన్) చీల్చి క్రొత్త మట్టిని పాత పై మట్టితో కలవడం జరుగుతుంది. ఇలా చేయడం వలన పలు లాభాలు ఉన్నాయని వ్యవసాయ పరిశోధనలు తెలుపుతున్నాయి. ముఖ్యంగా మెట్ట సేద్యంలో వర్షాధారపు పంటలను పండించేటపుడు ఈ సబ్ సాయిలర్ లేదా చిసిల్ నాగలి ద్వారా దున్నడం వలన లోతైన మట్టి పొరలను కదిలించి లోతైన పొరల్లో నేల గుల్ల బార నివ్వడం వలన పడిన వర్షపు నీటిని ఎక్కువ భాగం పొలం లోతు పొరలలో నిల్వ ఉంచేందుకు తోడ్పడుతుంది. ఈ నీటి నిల్వ గణనీయంగా పెరుగుట వలన పొలంలో పండించే పంట నీటి ఎద్దడికి లోను కాకుండా ఉపయోగపడుతుంది. కాకపోతే పొలాన్ని అతిలోతుగా దున్నేందుకు కనీసం 45 హెచ్.పి. గల ట్రాక్టర్లను ఉపయోగించడం ఉంటుంది. దీని ద్వారా ఒక ఎకర పొలమును 1 లేదా 1 1/2 గంటలలో దున్న వచ్చును.

### 3. పళ్ళెపు నాగలి (DISC PLOUGH):

ఇందులో సుమారు 60 సెం. మీ. నుండి 90 సెం.మీ. వరకు వ్యాసం కలిగి గుంతగా ఉన్న రెండు లేదా మూడు పళ్ళాలను ప్రత్యేక రీతిలో విడివిడిగా తిరిగేందుకు వీలుగా ఒక ఛట్రానికి అమర్చి నేలను దున్నేందుకు వీలుగా ఉంటుంది ఇలా తిరిగే నాగలి పళ్ళెలు ఉండడం వలన ఏ విధమైన ఆటంకము ఎదురైనప్పటికి ఈ పళ్ళెపు నాగలిని ఉపయోగించవచ్చు.

రెక్క నాగలి ఎక్కడైతే సమర్ధవంతంగా ఉపయోగించలేమో అటువంటి నేలలో కూడా ఈ పళ్ళెపు నాగలిని సమర్ధవంతంగా వాడవచ్చును. అంతే కాకుండా నేలంతా రాళ్ళమయమై ఉన్నప్పుడు లేదా మొక్కల వేళ్ళు అవశేషాలు పొదిగి ఉన్నప్పుడు లేదా ఇసుక నేలల్లో లేదా చల్కానేలల్లో కూడా పళ్ళెపు నాగలిని సమర్ధవంతంగా వాడవచ్చును. ఈ పళ్ళెపు నాగలి ముఖ్యంగా బరువు వలన భుమిలోపలికి దిగడం వలన గట్టి నేలలో తగిన తేమ లేని నేలలో కూడా నాగలి బరువును పెంచి నిర్ణీత లోతు వరకు దున్నవచ్చును. కాకపోతే దీనిలో పళ్ళెలతో దున్ని మట్టిని ప్రక్కకు నెట్టడంవలన పొలమంతా పెద్ద పెద్ద గడ్డలతో ఎత్తు పల్లాలుగా తయారవుతుంది. పొలంలో ఏర్పడ్డ ఈ ఎత్తు పల్లాలను సమర్ధవంతమయిన దంతెల ద్వారా నేలను బాసినపుడు మట్టి గడ్డలు పొడి అయిపోయి నేల చదునుగా తయారవుతుంది. అట్లుకాక ఈ ఎత్తు పల్లాలకు బయపడి రైతాంగం నేలనుదున్నడం మాని ఏ విధంగాను ఉపయోగపడని కల్టివేటరును వాడడం వలన నేలను దున్నినామన్న భ్రమలో రైతులు చాలా నష్టపోతున్నారు.




కె. నీలిమ, యువ నిపుణులు (బయోటెక్ కిసాన్ హబ్ ), టి.స్వామి చైతన్య, శాస్త్రవేత్త (వాతావరణ విభాగం), డా. డి.వి. శ్రీనివాసులు, శాస్త్రవేత్త (సేద్య విభాగం), మరియు డా. ఎ. వీరయ్య, ప్రోగ్రాం కో ఆర్డినేటర్, కె.వి.కె ఊటుకూరు, కడప

"చీడపీడలపై మీ సందేహాలను 8331056149 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."



రైతులకు సేవలు అందేదిలా : గవర్నర్
శ్రీ విశ్వభూషణ్ హరిచందన్‌కు కియోస్క్ పనితీరు వివరణ



బ్యాంకింగ్ కార్యకలాపాలు కూడా ఇక్కడే..



ఇదీ మన నాణ్యత : ఉద్యానశాఖ ప్రదర్శన



మన జాతి సంపద : పశుసంవర్ధక శాఖ స్టాల్



ఖరీఫ్ సన్నద్ధత : విత్తన సేకరణ




పారదర్శకత : ఆర్‌బికెలో సామాజిక తనిఖీ

“సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి”




మే 16న ఏలూరు జిల్లా గణపవరంలో జరిగిన రైతు భరోసా విడుదల సాయం సభలో అభ్యుదయ రైతులతో ముఖ్యమంత్రివర్యులు శ్రీ జగన్‌మోహన్ రెడ్డి



వ్యవసాయ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసిన చిరుధాన్యాల స్టాల్‌లో రాగి బిస్కెట్ రుచి చూస్తున్న సిఎం




డ్రోన్‌లను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి





రైతుకు ఏది కావాలన్నా... ఇబ్రహీంపట్నం మండలం జూపూడి రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర ఎరువుల శాఖ సహాయ కార్యదర్శి నీరజకు కియోస్క్ గురించి వివరిస్తున్న వ్యవసాయ శాఖ స్పెషల్ కమీషనర్ శ్రీ చేవూరు హరికిరణ్, రైతులతో మాట్లాడుతున్న నీరజ

"చీడపీడలపై మీ సందేహాలను 8331056150 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# తామరపురుగుతో తస్మాత్ జాగ్రత్త !

తామరపురుగు, రాష్ట్రం అంతటా వ్యాపించి మిరప పంటలను దెబ్బతీస్తు రైతులు శాస్త్రవేత్తలను అప్రమత్తం చేసింది. ఇది క్యాప్సికమ్, బంగాళాదుంపలు, పచ్చి బఠానీలు, స్ట్రాబెర్రీలు, వంకాయ, మరియు బొప్పాయి వంటి పంటలను ఆశిస్తున్నట్లు కనుగొన్నారు.

**నష్టపరిచే విధానం :** ఈ కొత్తరకం తామర పురుగులు కేవలం ఆకులు మాత్రమే కాకుండా, పువ్వులు మరియు, మిరపకాయలను కూడా ఆశించడం గమనార్హం. పువ్వులకు సోకడం వలన పువ్వులపై ఎర్రటి చారలు ఏర్పడతాయి. ఇవి పుప్పొడి కూడా తినడం వలన పరాగసంపర్కానికి ఆటంకం కలిగిస్తాయి. వీటి ఉధృతి తీవ్రమైనపుడు మొగ్గలు మరియు పువ్వులు ఎండిపోయి వాడిపోతాయి. కాయలపై ప్రభావం చూపడం వలన అవి వాటి ఆకృతి కోల్పోయి వికృతంగా తయారవుతాయి. **యాజమాన్యం:** మిరపపంటపై ఈ తామర పురుగు నివారణకు మరియు దేశంలోని ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి క్రింది విధంగా సమగ్ర సస్యరక్షణ చర్యలను చేపట్టవలెను.

- ఒక కేజి విత్తనాలకు 12 మి.ల్లీ. ఇమిడాక్లోరోప్రిడ్ రసాయనం కలిపి విత్తనశుద్ధి చేయాలి
- ఎకరానికి 100 కిలోల వేప పిండి, 10 టన్నుల పశువుల ఎరువు, 2 టన్నుల వానపాముల ఎరువు వంటి సేంద్రియ ఎరువులు వాడాలి.
- జొన్న, మొక్కజొన్న, సజ్జ, అవిసె వంటి పైర్లను పంట చుట్టు 4 లేక 5 వరుసలు ఎరపంటలుగా వేసుకోవాలి.
- పంట నాటిన నెలరోజుల తరవాత వారి వెజిటబుల్స్పెషల్ 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి
- తామర పురుగు ఆశించిన మిరప మొక్కలు మరియు ఇతర పంట శిధిలాలను తొలగించడం మరియు నాశనం చేయడం.
- పార్ధీనియం వంటి కలుపు మొక్కలు ఆఫ్-సీజన్ అతిదీయ మొక్కలు కూడా తొలగించి నాశనం చేయాలి.
- తామర పురుగు ఆశించిన పొలాల్లో ఎకరాకు 40-50 చొప్పున నీలి రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేయాలి.
- బవేరియాబాసియానా 5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయడం ద్వారా నర్సరీ మొక్కలను సంరక్షించవచ్చు.
- రసాయన మందుల వాడకాన్ని తగ్గించడం వలన ప్రెడేటరీమైట్, ఓరియస్ ఇన్సిడియో సస్వంటి సహజ శత్రువులను ప్రోత్సహించాలి.
- అజాడిరక్టిన్ 10000 ppm 5 మి.లీ./లీ., ఫిప్రోనిల్ 5 SC 1.5మి.లీ./లీ, స్పైనోసాడ్ 0.3 మి.ల్లీ./లీ, ఎమామెక్టిన్‌బెంజోయేట్ 0.4 మి.ల్లీ. /లీ, సైనాంత్రనిలిప్రోల్ 1.2మి.లీ./లీ, చొప్పున పిచికారీ చేసుకోవాలి.
- పురుగు మందుల పిచికారీ సమయంలో మందు ఆకు అడుగు భాగాన్ని తడిపేటట్లు పిచికారీ చేసుకోవాలి.


**డా. నళిని చల్లా, డా. జి.శారద, డా. ఎం. రామయ్య,**
**డా. బి. శ్రీనివాసులు, ఉద్యాన కళాశాల,**
**అనంతరాజుపేట, కడపజిల్లా**







"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# గులాబిరంగు పురుగు వ్యాప్తి నివారణ చర్యలు

మన దేశంలో 130 రకాలైన కీటకాలు ప్రత్తి పంటను ఆశించడం గమనించడమైనది. వీటిల్లో అతి ముఖ్యమైనదిగా గులాబిరంగు పురుగు అని చెప్పుకోవచ్చు.

మన దేశంలో 2016వ సంవత్సరం నుండి ప్రత్తి సాగు దిగుబడి, గులాబిరంగు పురుగు బెడద వలన తగ్గుతూ రావడం గమనించడమైనది. మన రాష్ట్రంలో సుమారుగా 5-6 లక్షల హెక్టార్లలో ప్రత్తి సాగుచేస్తారు. గత ఖరీఫ్ పంట కాలంలో కనిష్ఠంగా 2శాతం నుండి గరిష్ఠంగా 60 శాతం వరకు ఈ పురుగు ఆశించడం వలన నష్టం వాటిల్లింది. గులాబిరంగు పురుగు ఆశించినందున ప్రత్తి తీతలకు కూలీఖర్చు విపరీతంగా పెరిగింది. ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని గులాబిరంగు పురుగు నివారణ కొరకు సామూహికంగా సమగ్ర యాజమాన్య పద్ధతులు నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నిద్రావస్థలోని లార్వాను నాశనం చేయకపోతే తరువాత కాలంలో వేసిన ప్రత్తిలో గులాబిరంగు పురుగు ఉధృతి పెరుగుతుంది. కాబట్టి పంట తరువాత కూడా మరిన్ని జాగ్రత్తలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది.

- ముఖ్యంగా వేసవి దుక్కుల్ని ఖచ్చితంగా చేసి భూమిలో ఉన్న కోశస్థదశ పురుగుల్ని నాశనం చేయాలి.
- సాగునీరు వసతి ఉన్న ప్రాంతాల్లో వీలైనంత త్వరగా పంట కాలాన్ని ముగించి రెండో పంటగా జొన్న, మొక్కజొన్న, అపరాలు సాగుచేసుకోవడం మంచిది.
- పంట విరామాన్ని ఖచ్చితంగా పాటించాలి.





- పంట కోత అనంతరం ష్రెడ్డర్‌ని ఉపయోగించి చిన్న చిన్న ముక్కలుగా చేసి భూమిలో కలియదున్నాలి.
- ప్రత్తి తీత అనంతరం గొర్రెలు, మేకలు వంటి పశువుల్ని మేపిన ఎడల, చిగుళ్ళను, పగలని కాయలను, క్రింద రాలిన కాయల్లో ఉన్న గులాబిరంగు పురుగులోని వివిధ దశలను తినివేస్తాయి.
- ప్రత్తి కట్టెలను పొలంలో కానీ, ఇంటివద్దకానీ నిలువ ఉంచరాదు.
- జిన్నింగ్ మిల్లుల దగ్గర ఎక్కువ కాలం పురుగు ఆశించిన ప్రత్తిని నిలవ ఉంచటం వలన తరువాత సీజన్‌లో పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి జిన్నింగ్ మిల్లుల పరిసర ప్రాంతాన్ని శుభ్రంగా ఉండేటట్లు చూడాలి.
- జిన్నింగ్ మిల్లులలో గ్రుడ్డి ప్రత్తిని వేరుచేసి తగులబెట్టాలి. లింగాకర్షక బుట్టలను అమర్చి మగ రెక్కలపురుగులను ఆకర్షించి చంపివేయాలి.
- గులాబిరంగు పురుగు ఆశించిన ప్రత్తిని ఇతర ప్రాంతాలకు తరలించరాదు. దీని వలన మిగతా ప్రాంతాలకు పురుగు వ్యాపించకుండా ఉంటుంది.
- సిఫారసు చేసిన క్రిమిసంహారకాల్ని మాత్రమే వాడి పురుగు ఉధృతిని అదుపులో పెట్టాలి.

కాబట్టి ప్రత్తి రైతులందరూ తగుజాగ్రత్తలు తీసుకొని గులాబిరంగు పురుగును ఆదిలోనే అరికట్టి ముందుకాలంలో నాణ్యమైన ప్రత్తి దిగుబడులు పొందటానికి కృషి చేయాలి.

**డా॥బి.శ్రీలక్ష్మి, డా॥ఎమ్.సుధారాణి**
**ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం**
**లాం, గుంటూరు - 522 034**

"చీడపీడలపై మీ సందేహాలను 8331056152 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# తీగజాతి కూరలు – ఆరోగ్య కారకాలు

## 1. గుమ్మడి పెంకు పురుగు:

**గుర్తింపు లక్షణాలు :** పెంకు పురుగుల ముందు జత రెక్కలు ఎరుపు గోధుమ రంగులో ఉంటాయి.

ముందు జత రెక్కలు బూడిద రంగులో ఉండి అంచులు నలుపు రంగులో ఉంటాయి.

పెంకు పురుగులు నీలి రంగులో ఉండి ముందు జత రెక్కలు నల్లగా ఉండును. లద్దె పురుగు పాల తెలుపు రంగులో ఉండును.

### గాయ పరచు విధానం – గాయం లక్షణాలు :

పెంకు పురుగులు పువ్వులను ఆకులను ఆశించి రంధ్రమును ఏర్పరుచును. గ్రబ్స్ మొక్క వేళ్ళలోగాని కాండంలోనికి గాని భూమిని అనుకొని ఉన్న పండ్లలోనికి చేరి నష్ట పరుచును. మొక్క లేత దశలో ఆశించినట్లయితే ఆకులను మరియు పువ్వులను తిని నష్టపరుస్తుంది.

**నివారణ :** నివారణకు ప్రొఫెనొఫాస్ 400 మి.లీ లేదా మలాథియాన్ 400 మి.లీ /ఎకరానికి. పిచికారి చేసుకోవాలి

## 2. పండు ఈగ (ఫ్రూట్ ఫ్లై) :

| పంట | దిగుబడి నష్టం (%) |
|---|---|
| కాకర కాయ | 60-80 |
| దోసకాయ | 20-39 |
| దొండ కాయ | 63 |
| కర్బూజ | 76-100 |
| పొట్లకాయ | 63 |

**గుర్తింపు లక్షణాలు :** ఎరుపు గోధుమ రంగుగల ఈగ మధ్యస్థ పరిమాణంలో ఉంటుంది. ఉదరంపై పసుపు రంగు చార లుంటాయి. గోధుమ మరియు బూడిద రంగు రెక్కలు కలిగి ఉంటాయి. లద్దె పురుగు కాళ్ళు లేకుండా మాసిన తెలుపు రంగులో ఉండును.

### గాయ పరచు విధానం – గాయం లక్షణాలు :

తల్లి ఈగలు పూ మొగ్గల పై, లేత పిందెలపైన గ్రుడ్లు పెడతాయి. వీటి నుండి వచ్చిన సన్నని పిల్ల పురుగులు కాయను తొలచి, లోపలి గుజ్జును తిని నష్టపరుస్తాయి. అందువలన కాయలు కుళ్ళి పోతాయి. పండ్లను చిన్న దశలోనే ఆశించినట్లయితే పక్వానికి రాకముందే రాలిపోవును.



**నివారణ :** పురుగు ఆశించిన పండ్లను కోసి నాశనం చేయవలెను పండ్లు ఏర్పడగానే కాగితపు సంచులలో కప్పవలెను. పండ్లు పక్వానికి రాక ముందే కోయాలి. చెట్లు క్రింది మట్టిని తిరగ తోడాలి, తద్వారా కోశస్థ దశను నాశనం చేయ వచ్చు. మలాథియాన్ 400 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 400 మి.లీ. /ఎకరానికి పిచికారి చేయాలి. తోటను తీసివేసిన తర్వాత భూమిని లోతుగా దున్ని భూమిలో ఉన్న కోశస్థ దశను నాశనం చేయాలి.

**విషపు ఎరల తయారీ:** మలాథియాన్ 100 మి.లీ., 100 గ్రా. చక్కెర లేదా బెల్లం 10.లీ. నీటిలో కలిపి మట్టి ప్రమిదల్లో పోసి ఎకరాకు 10-12 ప్రమిదలు అక్కడక్కడ పెట్టాలి. ఇవి తల్లి ఈగలను ఆకర్షిస్తాయి. ఎకరాకు రెండు పండుఈగ లింగాకార్షక బుట్టలు ఏర్పాటు చేసుకొని పురుగు ఉధృతిని తెలుసుకొని సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.

## 3. పాము పొడ పురుగు : గుర్తింపు చిహ్నాలు గాయ పరిచే విధానం :

- పిల్ల పురుగు పసుపు రంగులో ఉంటాయి. రెక్కల పురుగులు చిన్న ఈగ మాదిరిగా ఉండి లేత ఆకులపై గ్రుడ్లను పెడుతుంది.
- తొలి దశలో పిల్లపురుగులు ఆకుల మొదలులోకి వెళ్ళి సొరంగా లుగా తొలచి ఆకులను తింటాయి. దీనిని పాముపొడ మచ్చలు అని అంటారు.
- ఉధృతి ఎక్కువగా ఉన్నపుడు ఆకులు పూర్తిగా ఎండి రాలిపోతాయి.
- వెచ్చని వాతావరణ పరిస్థితులు పురుగు అభివృదికి దోహదపడుతుంది.

**నివారణ:** పురుగు ఆశించిన ఆకులను ఏరి నాశనం చేయాలి. మలాథియాన్ 400 మి.లీ లేదా ఫిప్రోనిల్ 400 మి.లీ/ఎకరానికి

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



కలిపి చీడ ప్రారంభ దశలోనే పిచికారి చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

**4. గుమ్మడి ఆకు తిను పురుగు : గుర్తింపు లక్షణాలు :**

రెక్కల పురుగు మధ్యస్థ పరిమాణం కలిగి తెల్లని పారదర్శకపు రెక్కలను కలిగి ఉంటాయి. తల్లి పురుగు శరీరం చివర నారింజ రంగు వెంట్రుకల కుచ్చు ఉండును. లద్దె పురుగు పొడవుగా మెరిసే ఆకుపచ్చ వర్ణం కలిగి, శరీరం పై తెల్లటి చారలు ఉంటాయి.

**గాయ పరచు విధానం – గాయం లక్షణాలు :**

లద్దె పురుగు ఆకుల మీది పత్రహరితాన్ని గోకి తింటుంది. తర్వాత ఆకులు మడిచి గూడుగా ఏర్పరచి గూడులోపల ఉండి ఆకులను తింటుంది. లద్దె పురుగు పువ్వులను పెరిగే కాయలను కూడా ఆశిస్తుంది..

**నివారణ :** క్లోరోపైరిఫాస్ 500 మి.లీ లేదా థయోడికార్బ్ 200 గ్రా /ఎకరానికి పూతకు ముందు దశలో పిచికారి చేయాలి.

**తెగుళ్ళు : 1. బూజు తెగులు :** ఆకు అడుగు భాగంలో బూజు మాదిరిగా ఏర్పడి, తెగులు ఉధృతి ఎక్కువైతే ఊదారంగు మచ్చలు అడుగున, పసుపు రంగు మచ్చలు ఆకు పైభాగాన ఏర్పడతాయి. ఆకులు పండు బారి ఎండిపోతాయి.

**నివారణ:** మాంకోజెబ్ 500 గ్రా లేదా మెటలాక్సిల్ ఎమ్.జడ్ 400 గ్రా/ఎకరానికి పిచికారి చేయాలి.

**2. బూడిద తెగులు:** బూడిద తెగులు ఆకుపైభాగంలో తెల్లని పొడి లాగా ఏర్పడి, తెగులు ఉధృతి ఎక్కువైతే కాండం, పూతకు కూడా వ్యాపిస్తుంది. ఆకులు, కాండం ఎండిపోతాయి. ఆకులు పండు బారి ఎండిపోతాయి. లేత ఆకుల కన్నా, దాదాపు 20 రోజుల వయసున్న ఆకులపై ఈ తెగులు ఎక్కువగా ఆశిస్తుంది.

**నివారణ:**

ట్రైడిమార్ఫ్ 200 మి.లీ లేదా డైనో కాప్ 200 మి.లీ /ఎకరానికి పిచికారీ చేయాలి.

**3. ఫ్యూజేరియం వేరుకుళ్ళు తెగులు :** దీన్ని ఎండుతెగులు అని కూడా అంటారు. తెగులు సోకిన తీగలు వడలిపోయి ఆకస్మాత్తుగా ఎండిపోతాయి. ఆకులు వాడిపోతాయి. ఈ శిలీంధ్రం భూమిలో ఉండి వ్యాపిస్తూ ఉంటుంది.

**నివారణ:** నివారణకు బొర్డో మిశ్రమము 1% లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ మందును లీటరు నీటికి 3 గ్రా. చొప్పున కలిపిన ద్రావణాన్ని మొక్క మొదలు చుట్టూ నేల తడిచేలా పది రోజుల వ్యవధిలో 2–3 సార్లు పోయాలి. ఈ శిలీంధ్రం భూమిలో ఉంటుంది కనుక పంటమార్పిడి చేయాలి. ఆఖరి దుక్కిలో వేపపిండి 250 కిలోలు/ ఎకరాకు వేసి కలియదున్నాలి. పంట వేసిన తర్వాత ట్రైకోడెర్మా విరిడి కల్చర్ ను పశువుల ఎరువులో అభివృద్ధి చేసి భూమిలో పాదుల దగ్గర వేయాలి.

**4. వెర్రి తెగులు :** ఆకులలో ఈనెలు ఉండే ప్రాంతములో చారలు ఏర్పడతాయి. మొక్క మొత్తం గిడసబారిపోతుంది. పూత తగ్గుతుంది. కణుపుల మధ్య దూరం తగ్గిపోతుంది. ఈ తెగులు పంట తొలి దశలో వచ్చినట్లైతే కాయలు తక్కువగా ఏర్పడతాయి. కాయ పరిమాణం తగ్గిపోయి వంకర కాయలు ఏర్పడతాయి.

**నివారణ:** ఈ తెగులు సోకిన మొక్కలను నాశనము చేయాలి. ఎకరానికి డైమిథోయేట్ 400 మి.లీ లేదా ఇమిడాక్లోరోప్రిడ్ 14 గ్రా పిచికారి చేసి వైరస్ని వ్యాప్తి చేసే పురుగులను అరికట్టాలి.



**యం. జాహ్నవి, శాస్త్రవేత్త (కీటక శాస్త్రం), కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి, డా. ఎన్ వి వి ఎస్ దుర్గా ప్రసాద్, కార్యక్రమ సమన్వయకర్త , కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి**

"చీడపీడలపై మీ సందేహాలను 8331056153 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# ఆరోగ్యకరమైన బెల్లం తయారీ ఇలా..




ఆరోగ్యపరంగా పంచదారకు బదులు బెల్లం వాడకానికి ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో హానికర మందు అవశేషాలు లేని, ఆధునిక పద్ధతిలో మేలైన బెల్లం తయారీ పద్ధతిని శాస్త్రవేత్తలు రూపొందించారు.

దేశంలోనే తొలిసారిగా విశాఖ జిల్లా అనకాపల్లి ప్రాంతీయ పరిశోదన కేంద్రం శాస్త్రవేత్తలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన బెల్లం తయారీ ప్లాంటును ప్రారంభించారు. ఇందులో ఒకేసారి బెల్లం పొడి, ముక్క, పాకం తయారవుతుంది. ఇందుకు అవసరమైన నిధులను అఖిల భారత వ్యవసాయ పరిశోధన మండలి, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా సమకూర్చాయి.

ఈ అత్యాధునిక బెల్లం తయారీ ప్లాంటులో అనేక విశిష్టతలు ఉన్నాయి. చెరకు గడలను యంత్రానికి అందించి బెల్లం అచ్చు, పొడి, పాకం మూడింటినీ ఒకేసారి పొందవచ్చు. లేదా దేనికదే విడిగానూ పొందవచ్చు. గానుగ రోలర్లు స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారవడం వల్ల ఉత్పత్తుల నాణ్యతకు ఢోకా ఉండదు. ఈ యంత్రంలో గంటకు టన్ను చెరకు గానుగ ఆడవచ్చు. రోజుకు కనీసం పది టన్నుల చెరుకు గానుగ ఆడాలి. టన్ను చెరకు ద్వారా 75 నుంచి 80 కిలోల పొడి లేదా 110 నుంచి 115 కిలోల బెల్లం లేదా 150 నుంచి 160 కిలోల పాకం ఉత్పత్తి అవుతుంది. కనీసం రెండు ఎకరాల స్థలంలో ప్లాంటు ఏర్పాటు చేసుకోవచ్చు.




"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

దాదాపు రూ. కోటి ఖర్చవవుతుంది. ఈ పద్ధతిలో బెల్లం తయారీలో ఎలాంటి హానికరమైన మందులు ఉపయోగించరు. ఈ బెల్లాన్ని విదేశాలకు కూడా ఎగుమతి చేయవచ్చు.

**పోషక విలువల సారం.. బెల్లం పాకం :** పంచదార కంటే బెల్లం పాకంలో ఎక్కువ పోషకాలు ఉంటాయి. పాకంలో 65 శాతం ఘన పదార్థాలు ఉంటాయి. అందులో 36 శాతం చక్కెర, 24 శాతం గ్లూకోజ్, మాంసకృత్తులు, అమినోయాసిడ్స్, ఎకోనిటిక్ యాసిడ్, సిట్రిక్ యాసిడ్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, భాస్వరం, ఇనుము, రాగి, విటమిన్-ఎ, బి ఉంటాయి. పాకాన్ని గాజు సీసాలు లేదా పాలిథిన్ కవర్లలో నిల్వ చేయవచ్చు. ఇలా నిల్వ చేసినపుడు నాణ్యత చెడిపోకుండా ఉండేందుకు 0.1 శాతం నిమ్మ ఉప్పు, 0.1 శాతం పొటాషియం మెటాబైసల్ఫేట్ కలపాలి.






నారింజ, ద్రాక్ష ఎసెన్సులను కలిపి రుచులు పెంచవచ్చు. పాకంలో నాలుగు వంతులు నీరు కలిపి నాలుగు లేదా ఐదు చుక్కలు నారింజ లేదా ద్రాక్ష ఎసెన్సులు కలిపితే రుచిగల పానీయం లభిస్తుంది. పాకం ఏడాదిపాటు నిల్వ ఉంటుంది. ఈ పాకాన్ని అట్లు, ఇడ్లీలు, గారెలు, రొట్టెలు వంటి ఆహార పదార్థాల్లో తీపిదనం కోసం వాడవచ్చు.

**ఎక్కువ కాలం నిల్వ ఉండే పొడి :** బెల్లం పొడి రెండు, మూడు సంవత్సరాలు నిల్వ ఉంటుంది. బెల్లం దిమ్మల్లో 10 నుంచి 12 శాతం తేమ ఉంటుంది. అందువల్ల త్వరగా పాడవుతుంది. పొడిలో కేవలం ఒకటి నుండి రెండు శాతం తేమ ఉంటుంది. పొడి రూపంలో ఉన్న బెల్లాన్ని పంచదార మాదిరిగా సులభంగా వాడుకోవచ్చు. విదేశాలకు ఎగుమతికి అనుకూలం. పొడిలో సుక్రోజ్ 80 నుంచి 85, గ్లూకోజ్, ఫ్రక్టోజ్ 10 నుంచి 15




శాతం, మాంసకృత్తులు 0.25 శాతం, క్రొవ్వు పదార్థాలు 0.05 శాతం, కాల్షియం 0.04 శాతం, మెగ్నీషియం 0.08 శాతంతో పాటు ఇనుము రాగి, విటమిన్లు ఉంటాయి. పంచదారలో 99.9 శాతం సుక్రోజ్ మాత్రమే ఉంటుంది.

**ముక్కలు మేలు :** బెల్లాన్ని మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వేర్వేరు రూపాలు, పరిమాణాల్లో తయారు చేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో 10 నుంచి 15 కిలోల బరువున్న కుండల రూపంలో, విశాఖ జిల్లాలో 12 నుంచి 16 కిలోల దిమ్మెలుగా ఉభయ గోదావరి జిల్లాల్లో 8-10 కిలోల చతురస్రాకారంలో, చిత్తూరు జిల్లాలో ఉండల రూపంలో తయారు చేస్తున్నారు. ఇలా తయారైన బెల్లాన్ని కిరాణా వ్యాపారులు ముక్కలుగా చేసి అమ్ముతున్నారు. ఇలా చేయడం వల్ల 10 శాతం వృథా అవుతుంది. బెల్లం నాణ్యత తగ్గుతోంది. కిలో, అరకిలో వంతున ముక్కలుగా తయాచుచేస్తే వ్యాపారులతోపాటు, వినియోగదారులకు కూడా అనుకూలంగా ఉంటుంది.

---



డా. పి.వి.కె. జగన్నాథరావు,
ప్రధాన శాస్త్రవేత్త,
డా. శ్రీదేవి,
శాస్త్రవేత్త,
అనకాపల్లి ప్రాంతీయ పరిశోధనా స్థానం

"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# పచ్చిరొట్ట... సేంద్రియాలకు దిట్ట



పంటల పోషక యాజమాన్యంలో సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు, రసాయనిక ఎరువులు ముఖ్యం. సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు ఉపయోగించి, ఆపైన అవసరం మేరకు రసాయనిక ఎరువులు వినియోగించుకోవలసిన పరిస్థితి పంటల పోషక యాజమాన్యంలో ఉంది. కానీ రైతులు 80 శాతం పైబడి పూర్తిగా రసాయనిక ఎరువులపైనే ఆధారపడుతున్నారు.

ఈ కారణంగా పంటలకు ముఖ్యపోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాషియం అవసరం మేరకు కొన్ని ప్రత్యేకమైన రసాయనిక ఎరువులు వాడినపుడు ఉపపోషకాలైన కాల్షియం, మెగ్నీషియం, సల్ఫర్ అందుబాటులోకి వచ్చినప్పటికిని సూక్ష్మపోషకాలు రసాయనిక ఎరువుల ద్వారా అందవు. అంతేకాక పూర్తిగా రసాయనిక ఎరువులు వేసినపుడు పంటలు తొందరగా పురుగులు, తెగుళ్ళకు లొంగిపోతాయి. ఈ కారణంగా సాగుఖర్చు పెరగటంతో పాటు నేల, నీరు, గాలి, పంట ఉత్పత్తులు కాలుష్యమవుతాయి. కాబట్టి, రసాయనిక ఎరువులను తగ్గించుకొని సేంద్రీయ ఎరువుల వినియోగాన్ని పెంచుకోవాలి. సేంద్రీయ ఎరువులను సంపూర్ణ ఎరువులుగా చెప్పవచ్చు. పంటలకు కావలసిన అన్ని పోషకాలు కూడా సేంద్రీయ ఎరువులతో లభ్యమవుతాయి.

సేంద్రియ ఎరువులలో పశువుల ఎరువు, కోళ్ళ ఎరువు, వానపాము ఎరువు, వ్యవసాయ ఉప ఉత్పత్తులైన గానుగ చెక్క, వేపపిండి, ఆముదపు పిండి వంటివి, పచ్చిరొట్ట పైర్లు ముఖ్యమైనవి. పచ్చిరొట్ట పైర్ల సాగుకు అవకాశాలు ఎంతో వున్నాయి. జనుము, జీలుగ, పెసర, పిల్లిపెసర, అలసంద, వెంపలి వంటి పచ్చిరొట్ట పైర్లు మన ప్రాంతానికి అనుకూలం. ఈ పచ్చిరొట్ట పైర్లు సాగు ద్వారా పంటల పోషక యాజమాన్యం చేపట్టినపుడు ఈ క్రింది ప్రయోజనాలు చేకూరతాయి.

**పచ్చిరొట్ట పైర్లు వలన ఉపయోగాలు :** పచ్చిరొట్ట పైర్లు సంపూర్ణ ఎరువులు. వీటిలో పంటలకు కావలసిన ముఖ్య పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాష్, ఉపపోషకాలైన కాల్షియం, మెగ్నీషియం, సల్ఫర్ మరియు సూక్ష్మ పోషకాలైన జింకు, బోరాన్, మాలిబ్డినం, ఇనుము, మాంగనీసు వంటివి కూడా లభ్యమవుతాయి. వీటితోపాటు పంటల పెరుగుదలకు అవసరమైన అనేక కారకాలు కూడా వుంటాయి.

నేలకు సేంద్రీయ కర్బనాన్ని అందించి నేలకు కర్బన శాతం పెరగటానికి ఉపయోగపడతాయి.

పచ్చిరొట్ట ఎరువులు అందిన నేలకు రసాయన ఎరువులు వాడినపుడు వాటిలో వున్న పోషకాలు ఎక్కువగా పైర్లకు

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



అందుబాటులోకి వస్తాయి. తద్వారా రసాయనిక ఎరువులలో పోషకాల వృధా తగ్గించుకోవచ్చు.

సేంద్రియ పదార్థం నేలలో కలియదున్నటం వలన నేలకు తేమను నిలుపుకునే శక్తి పెరుగుతుంది.

నేల యొక్క భౌతిక లక్షణాలు మెరుగుపడి, నేలలు ఆరోగ్యంగా వుంటాయి.

సమస్యాత్మక నేలలైన చవుడు నేలలను పచ్చిరొట్ట పైర్లు సాగుచేసి బాగు చేసుకోవచ్చు.

నేలకు సేంద్రియ పదార్థం చేరటం వలన నేలలో పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవుల సంతతి పెరుగుతుంది.

పచ్చిరొట్ట పైర్ల సాగు పంట మార్పిడిగా కూడా ఉపయోగం.

పచ్చిరొట్ట పైరులో మొక్కల సాంద్రత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి కలుపు పుట్టి, పెరగటానికి అవకాశాలు తక్కువ. ఈ కారణంగా పచ్చిరొట్ట పైర్ల తరువాత సాగు చేసే పంటలలో కలుపు సమస్య తక్కువ.

పచ్చిరొట్ట పైర్లను వేసవి జల్లులకు వేసుకోవాలి. ముఖ్యంగా పప్పుజాతి పైర్లు అయితే మంచి ఫలితం ఉంటుంది. సరిపడా విత్తనాన్ని పొలంలో ట్రాక్టరుతో ఎదపెట్టుకోవచ్చు. పచ్చి రొట్ట పైర్లు త్వరగా ఏపుగా పెరిగేవిగా వుండాలి. ఎక్కువ రొట్ట చేసేవి అయితే మంచిది. పప్పు జాతి పైర్లు అయితే గాలిలోని నత్రజనిని స్థిరీకరింపజేసే శక్తి వుంటుంది.

పచ్చిరొట్ట పైర్లను విత్తిన తర్వాత వాటి పెరుగుదలను గమనిస్తూ 25-35 రోజుల తర్వాత అంటే పైరు పూత దశకు ముందు మొక్కల కాడ, పెన్సిల్ కంటే తక్కువ మందం వున్నపుడు పొలంలోకి కలియ దున్నుకోవాలి. పంటలకు సిఫార్సు చేసిన భాస్వరం ఎరువును వేసి దున్నుకుంటే పచ్చిరొట్ట పైరు త్వరగా చివుకుతుంది. పూతకు ముందు దున్నడం వలన మొక్కలలో నార వుండదు. అంతేకాక మొక్కల్లో పోషకాలు కూడా సమృద్ధిగా వుంటాయి.

| పచ్చి రొట్ట పైరు | విత్తిన మోతాదు కి/ఎ | రొట్ట దిగుబడి ట/ఎ | పోషకాలు (%) | | |
|---|---|---|---|---|---|
| | | | నత్రజని | భాస్వరం | పొటాష్ |
| అలసంద | 14-15 | 5-7 | 0.7 | 01.-0.2 | 0.60 |
| జీలుగ | 12-15 | 5-7 | 0.6 | 0.12-0.15 | 0.50 |
| జనుము | 18-20 | 5-7 | 0.8 | 0.10 | 0.53 |
| పెసర | 10-12 | 2-3 | 0.72 | 0.18 | 0.53 |
| మినుము | 10-12 | 2-3 | 0.85 | 0.18 | 0.53 |
| పిల్లిపెసర | 5-6 | 2-3 | 0.72 | 0.10 | 0.53 |



**డా. యం. వెంకటరాములు, డా. ఎ. లలిత, డా. ఎ. మనోజ్, శాస్త్రవేత్తలు, డా. కె.యస్. పూర్ణిమ, సీనియర్ శాస్త్రవేత్త, సార్వత్రిక దూర విద్యా కేంద్రం, లాం, గుంటూరు**

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056028 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**

రైతు విజయ గాథ

# పసుపు సాగుతో అధిక దిగుబడి




వై.ఎస్.ఆర్. జిల్లా చింత కొమ్మదిన్నె మండలం గొల్లపల్లి గ్రామ రైతు జి. బాలి రెడ్డి కి గత ఏడాది క్షేత్ర ప్రదర్శన నిమిత్తం రాజేంద్ర సోనాలి పసుపు రకం ఇచ్చాం. రైతు బాలి రెడ్డి రాజేంద్ర సోనాలి పసుపు రకాన్ని 0.30 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసారు. రాజేంద్ర సోనాలి పసుపు రకంతో పాటు వై.ఎస్.ఆర్. జిల్లాలో అధిక విస్తీర్ణంలో సాగులో ఉన్నటువంటి మైదుకూరు లోకల్ రకం కూడా ఒక ఎకరంలో సాగు చేసారు. రెండు రకాలను ఒకే పొలంలో ప్రక్క ప్రక్కనే సాగు చేసారు. 2021 లో వై.ఎస్.ఆర్ జిల్లాలో దాదాపుగా 60.9 % అధిక వర్షపాతం నమోదు అయినది. ఈ అధిక వర్షాల వలన ప్రధానంగా పసుపు పంటలో అకుమచ్చ తెగుళ్ళు, దుంపకుళ్ళు అధికంగా వ్యాపించి పసుపు పంట బాగా దెబ్బ తిన్నది. కానీ రాజేంద్ర సోనాలి పసుపు రకం ఈ అధిక వర్షపాతానికి తట్టుకొని, దుంపకుళ్ళు, ఆకు మచ్చ తెగుళ్ళు కూడా తట్టుకొంది. 2021 నవంబర్‌లో కురిసిన అధిక వర్షాలకు పసుపు పంట నీటి ముంపునకు గురి అయినది , కానీ, రాజేంద్ర సోనాలి రకంలో దుంపకుళ్ళు రాలేదు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అధికంగా పసుపు పంట సాగు చేసే జిల్లాలలో వై.ఎస్. ఆర్ జిల్లా ప్రసిద్ధి చెందింది. ఉమ్మడి వై.ఎస్.ఆర్. జిల్లాలో 5 వేల హెక్టార్ల విస్తీర్ణంలో పసుపు పంట సాగులో ఉన్నది. వై.ఎస్. ఆర్. జిల్లా పసుపులో మైదుకూరు లోకల్ అనే పసుపు రకం చాలా సంవత్సరాలుగా జిల్లాలో ప్రధానంగా సాగులో ఉన్నది, కానీ గత కొన్ని సంవత్సరాలుగా మైదుకూరు పసుపు రకంలో తాటాకు మచ్చ తెగులు, పసుపు దుంప కుళ్ళు తెగుళ్ళు అధికంగా రావడం వలన పసుపు రైతులు తీవ్ర నష్టాలను చూస్తున్నారు. కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు వారు జిల్లాలో పసుపులో ఉన్న తాటాకు మచ్చ తెగులు, పసుపు దుంప కుళ్ళు తెగుళ్ళు సమస్యను అధిగమించటానికి క్షేత్ర ప్రదర్శన నిమిత్తం రాజేంద్ర సోనాలి అనే నూతన పసుపు రకాన్ని వై.ఎస్.ఆర్ జిల్లాలో రైతులకు ఇచ్చాం. రాజేంద్ర సోనాలి పసుపు రకాన్ని బీహార్‌లోని డా. రాజేంద్ర ప్రసాద్ కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసింది. రాజేంద్ర సోనాలి రకం పసుపు మధ్య కాలిక పంట (220 రోజులు) అధిక కుర్కుమిన్ (4.95%) గల పసుపు రకం.

రైతు బాలి రెడ్డి రాజేంద్ర సోనాలి పసుపు సాగుకు ఎకరాకు 79,500/- రూపాయలు ఖర్చు చేసారు, అదే మైదుకూరు లోకల్ రకం సాగుకు ఎకరాకు 96,500/- రూపాయలు ఖర్చు చేసాడు. రాజేంద్ర సోనాలి పసుపు రకానికి అకుమచ్చ దుంప కుళ్ళు తెగుళ్ళు తక్కువగా ఆశించడం వలన సస్యరక్షణకు అయిన ఖర్చు తగ్గినది, దీంతో రాజేంద్ర సోనాలి పసుపు రకం సాగు ఖర్చు తగ్గినది.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

## రైతు జి. బాలి రెడ్డి పసుపు పంట  రాజేంద్ర సోనాలి రకం, మైదుకూరు రకం సాగులో వచ్చిన ఖర్చు ఆదాయం (ఎకరాకు)

| పంట సాగు వివరాలు | రాజేంద్ర సోనాలి రకం | మైదుకూరు లోకల్ రకం |
|---|---|---|
| విత్తన ఖర్చు | 1000 కిలోల విత్తన దుంప ఎకరాకు x రూ. 15/- కిలో విత్తన దుంప = రూ.15,000/- | 1000 కిలోల విత్తన దుంప ఎకరాకు x రూ. 10/- కిలో విత్తన దుంప = రూ.10000/- |
| పొలం తయారీ ఖర్చు | రూ.5000 ఎకరాకు | రూ.5000 ఎకరాకు |
| ఎరువుల ఖర్చు | రూ. 8,500 ఎకరాకు | రూ. 8,500 ఎకరాకు |
| నీటి పారుదల ఖర్చు | రూ. 4,000 ఎకరాకు | రూ. 4,000 ఎకరాకు |
| విత్తన దుంప నాటుటకు అయిన ఖర్చు | రూ. 3000 ఎకరాకు (రోజు కూలి 300 x 5 మంది కూలీలు) | రూ. 3000 ఎకరాకు (రోజు కూలి 300 x 5 మంది కూలీలు) |
| కలుపు తీయుటకు అయిన ఖర్చు | 3 సార్లు కలుపు తీయుటకు రూ.9000 ఎకరాకు | 3 సార్లు కలుపు తీయుటకు రూ.9000 ఎకరాకు |
| సస్యరక్షణకు అయిన ఖర్చు | రూ. 20,000 ఎకరాకు | రూ. 45,000 ఎకరాకు |
| పంట తీయుటకు మరియు దుంపలు వేరు చేయుటకు అయిన ఖర్చు | రూ. 9,000 ఎకరాకు | రూ. 7,000 ఎకరాకు |
| ఎండు పసుపు తయారి ఖర్చు | రూ. 6000/ ఎకరాకు | రూ. 5000/ ఎకరాకు |
| మొత్తం సాగు ఖర్చు (రూ.) | రూ. 79,500/- ఎకరాకు | రూ. 96,500/- ఎకరాకు |
| పచ్చి పసుపు దిగుబడి (టన్నులు) | 24.5 టన్నుల పచ్చి పసుపు | 12.5 టన్నుల పచ్చిపసుపు |
| ఎండు పసుపు దిగుబడి (క్వింటాలు) | 49 క్వింటాలు | 25 క్వింటాలు |
| ఆదాయం (రూ./ఎకరాకు ) | రూ.2,94,000/- (49 టన్నులు x రూ. 6000 క్వింటా) | రూ. 1,50,000,/- (25 టన్నులు x రూ. 6000 క్వింటా) |
| నికర ఆదాయం | రూ. 2,14,500/- | రూ. 53,500 |
| ఆదాయ, వ్యయ నిష్పతి | 3.6 | 1.55 |

రైతు బాలి రెడ్డి రాజేంద్ర సోనాలి పసుపు సాగు ద్వారా ఎకరాకు 24.5 టన్నుల పచ్చి పసుపు 49 క్వింటాలు ఎండు పసుపు దిగుబడి సాధించారు, అదే మైదుకూరు లోకల్ రకం పసుపు సాగు ద్వారా ఎకరాకు 12.5 టన్నుల పచ్చి పసుపు మరియు 25 క్వింటాలు ఎండు పసుపు దిగుబడి సాధించారు. రాజేంద్ర సోనాలి పసుపు సాగు ద్వారా మైదుకూరు లోకల్ పసుపు రకం కంటే 96% అధిక దిగుబడి సాధించారు. రైతు బాలి రెడ్డికి రాజేంద్ర సోనాలి పసుపు సాగు ద్వారా ఎకరాకు రూ.2,14,000 నిఖర ఆదాయం వచ్చినది. అదే మైదుకూరు లోకల్ రకం పసుపు సాగు ద్వారా ఎకరాకు రూ. 53,500 నికర ఆదాయం వచ్చినది. రైతు రాజేంద్ర సోనాలి పసుపు పంట సాగులో వచ్చిన దిగుబడి ఆదాయం చూసి ఇతర గ్రామ, మండల రైతులు ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం నుండి రాజేంద్ర సోనాలి పసుపు పంట సాగులో మెళకువలు తెలుసుకొని, రాజేంద్ర సోనాలి రకం పసుపు పంట సాగు చేయటానికి సిద్దంగా ఉన్నారు. ఈ రకం వై.ఎస్.ఆర్. జిల్లాలో సాగు విస్తీర్ణం పెరుగుతున్నది. రైతు జి. బాలిరెడ్డి రాజేంద్ర సోనాలి పసుపు రకం విత్తన దుంపలను తోటి రైతులకి అందిస్తున్నారు. రాజేంద్ర సోనాలి రకం పసుపు సాగు ద్వారా మంచి దిగుబడి సాధించి, అధిక ఆదాయం పొందటం ఆనందంగా ఉన్నదని, నూతన పసుపు రకం రాజేంద్ర సోనాలిని రైతులకు పరిచయం చేసినందుకు కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు వారికి అభినందనలు తెలియజేశారు.

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056149 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**

# సగ్గుబియ్యం తయారీ @ కర్రపెండలం



ఆంధ్రప్రదేశ్‌లో కర్రపెండలం ప్రధానంగా తూర్పు గోదావరి జిల్లాలో వాణిజ్య పరంగా సగ్గుబియ్యం తయారీకి సాగుచేయగా విశాఖపట్టణం, పశ్చిమగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో తినడానికి తక్కువ విస్తీర్ణంలో సాగు అవుతుంది.

ఆహార భద్రత పరంగా మిగతా దుంపజాతి పంటలకన్నా కర్రపెండలం చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ఇది తక్కువ కాల పరిమితి కలిగి ఎక్కువ ఉత్పత్తినిచ్చే అధిక పోషకాలు కలిగిన దుంప పంట. ఆంధ్రప్రదేశ్‌లో ఈ దుంప చిత్తూరు, ప్రకాశం, తూర్పు గోదావరి, విశాఖపట్టణం, శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాల్లో సాగుచేయబడుతుంది. ఇంకా వీటి దిగుబడి పెంచాలంటే సరియైన యాజమాన్య పద్ధతులు పాటించడంతో పాటు సకాలంలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. కర్రపెండలంలో ముఖ్యంగా మొజాయిక్ తెగులు, ఆకుమచ్చ తెగులు, ఎర్రనల్లి, పిండినల్లి, పొలుసు పురుగు ఎక్కువగా ఆశిస్తాయి.

**1. కసావా మొజాయిక్ తెగులు :** ఈ మొజాయిక్ తెగులు ఆశించిన మొక్కలలో దుంప దిగుబడి 20-80 శాతం వరకు తగ్గడం గమనించడమైనది.

**వాతావరణం :** ఈ వైరస్ వేడి ఎక్కువగా ఉన్న ఉష్ణ, శీతోష్ణ వాతావరణ పరిస్థితుల్లో అభివృద్ధి చెందుతుంది.

**వ్యాప్తి :** ఈ తెగులు జెమిని విరిడె కుటుంబం బెగోమొ వైరస్‌లకు చెందిన ఇండియన్ కసావా మొజాయిక్ వైరస్ వలన వస్తుంది. ఈ తెగులు ఒక మొక్క నుండి వేరొక మొక్కకు తెల్లదోమ ద్వారా (బెమిసీయా టబాసి) వ్యాప్తి చెందుతుంది. అంతేకాకుండా వ్యాధిసోకిన మొక్కలను విత్తన కర్రగా ఉపయోగించడం ద్వారా వ్యాధి సోకిన మొక్కలను కత్తిరించే పనిముట్ల ద్వారా కూడా వ్యాప్తి చెందుతుంది.

**తెగులు లక్షణాలు :** వ్యాధి సోకిన మొక్కలలో కొత్తగా ఏర్పడిన ఆకులపై లేత మరియు ముదురు ఆకుపచ్చ చారలు ఏర్పడతాయి. తెగులు తీవ్రంగా ఉన్నప్పుడు ఆకులు ముడతలు పడి పరిమాణం తగ్గుతుంది. తెగులు ఉధృతి ఎక్కువ అయిన కొద్దీ ఆకు పరిమాణం బాగా తగ్గి వంపులు తిరిగి ఆకారాన్ని కోల్పోయి సన్నగా ఈనెలు వలే మారి కిరణజన్య సంయోగక్రియ జరిగే ఆకు విస్తీర్ణం బాగా తగ్గిపోతుంది.

**నివారణ చర్యలు :**

★ ప్రధానంగా తెగులును సమర్థవంతంగా తట్టుకొనే శ్రీ రక్ష, శ్రీ శక్తి, పి.డి.పి. సి.ఎమ్.ఆర్-1, శ్రీ హర్ష, శ్రీ పద్మనాభ రకాలను వేసుకోవాలి. ★ విత్తన కర్రను ఆరోగ్యవంతమైన చీడ పీడలు లేని మొక్కల నుండి సేకరించాలి. నారుమడి నాటేముందు ముచ్చెలను డైమిథోయేట్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపిన మందు ద్రావణంలో ముంచి విత్తనశుద్ధి చేయాలి. ★ విత్తన కర్రను కోసే పనిముట్లను కూడా బాగా శుభ్రం చేసుకోవాలి. ★ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే మొక్కలను ఎప్పటికప్పుడు తీసివేసి కాల్చివేయాలి. ★ పొలం చుట్టూ రక్షణ పంటగా ఒక వరుస కంది లేదా జొన్నలను రెండు వరుసల్లో పెంచడం ద్వారా తెల్లదోమ తాకిడిని తగ్గించవచ్చును. ★ తెల్లదోమ ఆశించే ఇతర కలుపు మొక్కలు ఇతర పంటలను తీసివేయాలి. ★ తెల్లదోమను నివారించడానికి ప్రొపినోఫాస్ 2 మి.లీ. లేదా మిథైల్ డిమాటాన్ 2 మి.లీ. లేదా వేప నూనె 3 శాతం లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ. లేదా ఫాసలోన్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణాన్ని 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయడం వలన ఈ తెగులును అరికట్టవచ్చు. ★ పసుపు రంగు అట్టలను పెట్టడం ద్వారా కూడా తెల్లదోమ వ్యాప్తిని అరికట్టవచ్చును.

**2. ఆకుమచ్చ తెగులు :** ఈ తెగులు సెర్కోస్పోరా హన్నింగ్‌సి అనే శిలీంధ్రం ద్వారా వస్తుంది.

**లక్షణాలు :** ఆకు పై భాగంలో గోధుమ రంగు మచ్చలు ముదురు రంగు అంచులతో కనిపిస్తాయి. ఆకు అడుగు భాగంలో బూడిద రంగు మచ్చలు ఏర్పడతాయి. తెగులు సోకిన ఆకులు ఎండిపోయి పండుబారి రాలిపోతాయి.

**"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"**

**నివారణ :** కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**3. తెల్లదోమ :** ఈ తెల్లదోమ కసావా మొజాయిక్ తెగులును వ్యాప్తి చేస్తుంది. లక్షణాలు మరియు నివారణ మొజాయిక్ తెగులులో తెలియజేశాం.

**4. ఎర్రనల్లి :** కర్రపెండలం మొక్క ఆకుల రసం పీల్చే పురుగులలో ఎర్రనల్లి కలిగించే నష్టం అపారమైనది. ఎర్రనల్లి ఆశించిన మొక్కలలో దిగుబడి 17-33 శాతం వరకు తగ్గడం గమనించడమైనది.

**వాతావరణం :** వర్షాభావ పరిస్థితుల్లో ఎక్కువగా ఆశిస్తుంది. తేమతో కూడిన ఉష్ణోగ్రత పరిస్థితులు ఉన్నప్పుడు అనగా తేమ శాతం 75% ఉండి ఉష్ణోగ్రత 32 సెంటిగ్రేడ్ కంటే ఎక్కువగా ఉంటే ఎర్రనల్లి అధికంగా అభివృద్ధి చెందుతుంది.

**లక్షణాలు :** ఎర్రనల్లి లేత కొన భాగాలను, ఆకుల అడుగు ఈనెల వెంబడి ఆశించి కంటికి కనపడనంత సూక్ష్మంగా ఉండి రసం పీల్చివేస్తుంది. పురుగు ఆశించిన మొక్కలలో ముందుగా పత్రహరితం తగ్గిపోయి పసుపురంగు మచ్చలు ఏర్పడి ముదురు రంగు మచ్చలుగా మారి క్రమేపి ఆకులు పెళుసుగా మారి వంకరలు తిరిగి ఆకు కొనభాగాలు ముడుచుకుపోయి ఆకులు మొక్క కొనభాగం నుండి క్రిందకు రాలిపోతాయి.

**నివారణ :** నీటి వసతి ఉన్నచోట తడులు ఇవ్వాలి. గంధకం 3 గ్రా. లేదా ప్రొఫినోఫాస్ 2 మి.లీ. లేదా ప్రోపర్గైట్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి ఆకులు అడుగు భాగం బాగా తడిసేలా పిచికారీ చేయాలి. ఆకుల మీద నీటిని అధిక పీడనంతో కారిపోయేటట్లు 10 రోజులకొకసారి పిచికారీ చేసినట్లయితే నల్లి ఉధృతి కొంతవరకు తగ్గుతుంది.

**5. పిండినల్లి :** కర్రపెండలాన్ని ఆశించే పురుగులలో పిండినల్లి ముఖ్యమైనది. ఈ పురుగు పంటను ఆశించడం వలన దుంప దిగుబడి గణనీయంగా తగ్గింది.

**వ్యాప్తి :** వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడు ఈ పిండినల్లి మొక్కలు, గాలి, నీరు, వర్షం, పనిముట్లు, జంతువులు మరియు పనిచేసే వారి ద్వారా వ్యాప్తి చెందుతుంది.

**లక్షణాలు :** పిండినల్లి ప్రధాన పొలంలో విత్తనపు కర్ర నిల్వ సమయంలో ఆశిస్తుంది. ఈ పురుగులు ఆకుల అడుగు భాగాన, కొమ్మల చివరి భాగాలు కర్రను బాగా ఆశించి రసం పీలుస్తాయి. పిండినల్లి పురుగులు మొక్కపై గుంపులు గుంపులుగా చేరి రసం పీల్చి ఒక రకమైన విషపదార్థాన్ని మొక్కలోనికి విడుదల చేస్తాయి.



ఫలితంగా మొక్కలు చివరి భాగాలు, కొన భాగాన ఉన్న ఆకులు బాగా చిన్నవిగా అయిపోయి కణుపుల మధ్య దూరం కూడా తగ్గి మొక్కలు గిడసబారుతాయి. ఇవి విడుదల చేసే జిగురు పదార్థం వలన నల్లని బూజు ఏర్పడి ఆకు మొత్తం కప్పివేసి కిరణజన్య సంయోగ క్రియ జరగనివ్వకుండా చేస్తుంది. వీటి నుంచి స్రవించే తీపి పదార్థం కొరకు చీమలు ఆశిస్తాయి.

**నివారణ :**

- పురుగు ఆశించని మొక్కలను విత్తనపు కర్రగా ఎంచుకోవాలి.
- పురుగు ఆశించిన మొక్కలను తీసివేసి నాశనం చేయాలి / తగులబెట్టాలి.
- వేసవిలో లోతుగా దుక్కులు దున్నడం వలన నేలలో ఉన్న నిద్రావస్థ దశలోని పురుగులను నాశనం చేయవచ్చు.
- ఆఖరి దుక్కిలో ఎకరాకు 20 కిలోల మిథైల్ పెరాథీయాన్‌ని గాని క్లోరోడస్ట్‌ను గాని వేయాలి.
- పిండి పురుగు నివారణకు వేపనూనె మరియు సబ్బు ద్రావణాన్ని బాగా కలిపి కర్రపెండలం ముచ్చెలను 5 నిమిషాలు ఉంచి విత్తన శుద్ధి చేయాలి.
- పురుగు ఉధృతి అధికంగా ఉంటే ప్రొఫినోఫాస్ 2 మి.లీ. లేదా ఫెనిట్రోథియాన్ 2 మి.లీ. లేదా వేపనూనె 3 శాతం ఆకులు బాగా తడిచేలా అధిక పీడనంతో పిచికారీ చేయాలి.
- ఎపిరోప్యాగనస్ పపాయి అనే పరాన్న భుక్కులను ఎకరానికి 20 వేలు చొప్పున విడిచిపెట్టుట వలన పిండి పురుగును నివారించవచ్చును.

---

డా. ఎం. జానకి, శాస్త్రవేత్త, విభాగాధిపతి, ఉద్యాన పరిశోధనా స్థానం, డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, పెద్దాపురం

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056150 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**

# పాలీహౌస్‌లో పుట్టగొడుగుల పెంపకం



ఇటీవల కాలంలో ముఖ్యంగా ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగా పుట్టగొడుగుల పెంపకం క్రమంగా విస్తరిస్తోంది. పుట్టగొడుగులను ప్రయోగాత్మకంగా కొన్ని శిలీంద్రాలు, అనేక మొక్కల వలె, పాలీహౌస్‌లలో కూడా లాభదాయకంగా సాగు చేయవచ్చు. ఈ విధానంలో పుట్టగొడుగుల సాగు అతి తక్కువ స్థలంలో అధిక దిగుబడి సాధించడానికి ఉత్తమమైన వ్యవసాయ విధానం. ఈ విధానంలో పుట్టగొడుగులను పెంచాలనుకుంటే కాంతిని నిరోధించడానికి గ్రీన్‌హౌస్‌లోని ఒక విభాగాన్ని సవరించాల్సి ఉంటుంది. ఉష్ణోగ్రత 55 నుంచి 60 డిగ్రీల ఫారెన్‌హీట్ మధ్యన స్థిరంగా ఉండేలా జాగ్రత్త వహించాలి.

సాధారణంగా పండించే పుట్టగొడుగుల రకాలు : 1) గడ్డి పుట్టగొడుగు 2) ఆయిస్టర్ పుట్టగొడుగు 3) బటన్ పుట్టగొడుగు.

పుట్టగొడుగుల పెంపకం కోసం పాలీహౌస్ యొక్క నిర్మాణ పరమైన ప్రమాణాలు :

**పైకప్పు :** ఇనపవల, పాలిథిన్ షీట్ (0.025 మి.మీ. మందం) జూట్ షీట్ (3 మి.మీ. మందం), ఇ.పి.ఎఫ్. థర్మాకోల్ షీట్ (8 మి.మీ. మందం) మరియు యు.వి. స్థిరీకరించిన పాలిథీన్ షీట్‌తో చేసిన బహుళ లేయర్డ్ పైకప్పు (0.4 మి.మీ. మందం)

**ఫ్లోర్ మెటీరియల్ :**ఒక పొర నిలువు ఇటుక నేల పదార్థంగా ఉపయోగపడుతుంది.

**డోర్ :** పాలీహౌస్ నిర్మాణంలో ఈగలు మరియు తెగుళ్ళ రాకుండా ఉండటానికి, డబుల్ డోర్ ఫ్రేమ్‌ను ఏర్పాటు చేస్తారు. పుట్టగొడుగుల పెరుగుదలకు ప్రత్యేక మాధ్యమం అవసరం. సహజ చక్కెరలు మరియు నత్రజనిలో అధికంగా ఉండే సేంద్రీయ పదార్థంలో ఇవి బాగా వృద్ధి చెందుతాయి. మొక్కజొన్న పశుగ్రాసం, గడ్డి, పీట్, నాచు, నీరును పుట్టగొడుగుల కంపోస్టును ఉత్పత్తి చేయడానికి ఉపయోగించవచ్చు. భారీ సంఖ్యలో పుట్ట గొడుగులను ఉత్పత్తి చేయదలచినవారు తదనుగుణంగా సరి అయిన మోతాదులో కంపోస్టును తయారు చేసుకోవాలి.

**కంపోస్టింగ్ :** ఈ ప్రక్రియ పుట్టగొడుగులు పెరగడానికి అవసరమైన పోషణను అందిస్తుంది. కంపోస్ట్ తరచుగా రెండు రకాల పదార్థాల నుండి తయారవుతుంది. మొదటిది సహజసిద్ధమైన గోదుమ గడ్డితో కూడిన పశువుల ఎరువు ద్వారా. రెండవది సింథటిక్ కంపోస్ట్. ఇది ఎండుగడ్డి, పిండి చేసిన కార్న్‌కాబ్‌లతో ఏర్పడుతుంది.

**మొలకెత్తుట :** ఇండోర్ ఫ్రెష్ కంపోస్ట్‌ను ఒక సొరంగంలో 57 నుండి 60 డిగ్రీల సెల్సియస్ వద్ద పాశ్చరైజ్ చేస్తారు. ఇది బ్యాక్టీరియాను తొలగిస్తుంది. పుట్టగొడుగులను పెంచడానికి స్పాన్‌తో కలిపి ఆరు రోజులపాటు సొరంగంలో ఉంచబడుతుంది.

**కేసింగ్ :** పరిపక్వ కంపోస్ట్ పుట్టగొడుగుల పడకలపైకి విస్తరించి ఉంటుంది. అవి పొడవాటి స్టెయిన్‌లెస్ స్టీల్ బాక్స్‌లు. ఇవి 23 డిగ్రీల ఉష్ణోగ్రతతో బెడ్‌లు అనుకూలీకరించిన డార్క్‌రూమ్ సెల్‌లలో ఉంచబడ్డాయి.

**పిన్నింగ్ :** కేసంగ్‌లో రైజోమార్ఫ్‌లు అభివృద్ధి చెందిన తర్వాత పుట్టగొడుగుల బీజాలు అభివృద్ధి చెందుతాయి. ప్రారంభ పరిమాణంతో పోలిస్తే నాలుగురెట్లు పెరిగిన తర్వాత పిన్ వంటి నిర్మాణంలోకి మారుతుంది. పిన్ నుండి బటన్ దశలోకి మారడానికి 10–15 రోజుల సమయం పడుతుంది. కేసింగ్ దశ తర్వాత 21 రోజులకు పుట్టగొడుగుల కోతకు సిద్ధంగా తయారవుతాయి.

**సరైన ఫలితాల కోసం చిట్కాలు :** పుట్టగొడుగులను నాటిన తర్వాత పాలిహౌస్‌లో ఉష్ణోగ్రతను 65 నుండి 70 డిగ్రీల ఫారెన్‌హీట్‌కు పెంచండి. ఈదశలో స్పాన్‌ను తేమగా ఉంచడం చాలా ముఖ్యం సరైన ఫలితాల కోసం రోజుకు మూడుసార్లు నీరు అందించి తేమగా ఉంచాలి.

**కె.వి. శ్రీనివాస్, వ్యవసాయ అధికారి,**
**రైతు శిక్షణా కేంద్రం, చిత్తూరు**

**"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"**



# సమీకృత రైతు సమాచార కేంద్రం టోల్ ఫ్రీ నంబరు 155251 కు రైతుల ప్రశ్నలు - సమాధానాలు

## వ్యవసాయ పంటలు :

1. రాంబాబు, బోరుబద్ర గ్రా., సంతబొమ్మాళి మం., శ్రీకాకుళం జిల్లా, ఫోన్ : 8919380091.

**ప్ర. వేరుశనగ పంట వేసి 85 రోజులు అయ్యింది. మొక్కలు గుంపులు గుంపులుగా చనిపోతున్నాయి. నివారణ చెప్పండి?**

జ. వేరుశనగ పంటలో వేరు పురుగు ఆశించింది. నివారణకు పొలానికి తడి ఇచ్చి కార్బొఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరానికి 10 కేజీల చొప్పున ఇసుకలో కలిపి పోలమంతా సమానంగా చల్లుకోవాలి.

2. మురళి కృష్ణ, బొవినివారిపాలెం గ్రా., చీరాల మం., ప్రకాశం జిల్లా, ఫోన్ : 8186891172.

**ప్ర. ప్రత్తిలో ఆకుల అడుగు భాగంలో పురుగు ఉంది, చీమలు కూడా చేరుతున్నాయి. నివారణ తెలుపగలరు?**

జ. ప్రత్తిలో పేనుబంక నివారణకు డైమిథోయేట్, 2 మి.లీ. లేదా ఇమిడాక్లోరోప్రిడ్, 0.4 మి.లీ.ను లీటరు నీటికి చొప్పున కలుపుకొని పిచికారి చేయాలి.

3. వెంకటరావు, కొండుమూరు గ్రా., కొండుమూరు మం., ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, ఫోన్ : 9751791689.

**ప్ర. వరి పంటలో మానిపండు తెగులు నివారణ తెలపండి?**

జ. వరి పైరుపై మానిపండు తెగులు నివారణకు ప్రొపికోనజోల్, 1 మి.లీ.ను లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

4. సత్యనారాయణ, అప్పన్నవలస గ్రా., గరివిడి మం., విజయనగరం జిల్లా, ఫోన్ : 7032320575.

**ప్ర. మొక్కజొన్నలో ఆకులు పసుపుబారి ఎండిపోతున్నాయి. నివారణకు ఏమి చేయాలి?**

జ. మొక్కజొన్న పంటలో ఆకు ఎండు తెగులు నివారణకు మాంకోజెబ్, 2.5 గ్రా.ను ఒక లీటరు నీటికి చొప్పున కలిపి వారం రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారీ చేసుకోవాలి.

5. రాజ్ కుమార్, హరిపాలెం గ్రా., అచ్యుతాపురం మం., విశాఖపట్నం జిల్లా, ఫోన్ : 8297497137.

**ప్ర. ప్రొద్దు తిరుగుడు పంటలో పురుగు ఆకులను, పువ్వులను తిని నష్టపరుస్తున్నది. నివారణ చెప్పగలరు?**

జ. పొద్దు తిరుగుడు పంటలో శనగపచ్చ పురుగు ఆశించినది. నివారణకు ఇమామెక్టిన్‌బెంజోయేట్ 0.4 గ్రా. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ.ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి.

6. దామోదర్ రావు, కే ఎమ్ పురం గ్రా., కార్వేటి నగరం మం., చిత్తూరు జిల్లా, ఫోన్ : 8008156215.

**ప్ర. చెరకు పంట వేసి 30 రోజులు అయ్యింది. తుంగ కలుపు సమస్య ఎక్కువగా ఉంది. నివారణ తెలుపగలరు?**

జ. తుంగ కలుపు సమస్య ఎక్కువగా ఉన్న చెరకు తోటల్లో, నాటిన 30 రోజులకు ఎకరాకు హాలోసల్ఫ్యూరాన్ 40 గ్రా.ను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

7. మాదతాల మోహన్, గుంటుపల్లి గ్రా., పెద్ద చెర్లోపల్లె మం., ప్రకాశం జిల్లా, ఫోన్ : 9182003884.

**ప్ర. మినుము పంటలో ఆకులు లేత మరియు ముదురు ఆకుపచ్చ రంగులోకి మారి, పసుపు బారుతున్నాయి. నివారణ చెప్పగలరు?**

జ. మినుములో పల్లాకు తెగులు (తెల్లదోమ ద్వారా వ్యాప్తి చెందుతుంది) నివారణకు ఎసిటామిప్రైడ్, 0.2 గ్రా. లేదా థయోమిథాక్సామ్, 0.2 గ్రా. లేదా ఎసిఫేట్, 1 గ్రా.ను లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధితో మందులను మార్చి మార్చి 2-3 సార్లు పిచికారీ చేసుకోవాలి. పసుపు రంగు జిగురు అట్టలు 40 చొప్పున ఒక ఎకరము పొలములో అమర్చుకోవాలి.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056152 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

8. వేంపల్లి శివరామిరెడ్డి, అలిరెడ్డి పల్లె గ్రా., వేంపల్లె మం., వై.ఎస్.ఆర్.కడప జిల్లా, ఫోన్ 9032656272.

**ప్ర. అలసంద పంటలో ఆకులు ముడుచు కుంటున్నాయి, చిన్న చిన్న పురుగులు కూడా కనిపిస్తున్నాయి. నివారణ తెలపండి?**

జ. అలసందలో రసంపీల్చు మరియు ఆకుముడత పురుగు నివారణకు మోనోక్రోటోఫాస్, 1.6 మి.లీ.ను ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పంట పూర్తిగా తడిసేటట్లుగా పిచికారి చేసుకోవాలి.

9. నరేష్, రాళ్లపల్లి గ్రా., శాంతిపురం మం., చిత్తూరు జిల్లా, ఫోన్ : 9052426187.

**ప్ర. రాగి పంటలో పేనుబంక ఉంది. నివారణకు ఏమి చేయాలి?**

జ. రాగిలో పేనుబంక నివారణకు డైమిథోయేట్, 2 మి.లీ.ను లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి.

## ఉద్యానశాఖ :

1. వై.సైదారెడ్డి, తుమ్మలచెరువు గ్రా., పిడుగురాళ్ళ మం., పల్నాడు జిల్లా, ఫోన్ : 9951072553

**ప్ర. టమాట పంటలో పూత రాలిపోతుంది. నివారణ తెలియజేయగలరు?**

జ. టమాటా పూత రాలుట నివారణకు 1 మి.లీ. నాఫ్తాలీన్ అసిటిక్ ఆమ్లాన్ని (ప్లానోఫిక్స్) 4.5 లీటర్ల నీటిలో కలిపి ఆ ద్రావణాన్ని పిచికారి చేస్తే పూత, పిందె నిలుస్తుంది.

2. నారాయణ, తుగ్గలి గ్రా., టి.నరసాపురం మం., పశ్చిమ గోదావరి, ఫోన్ : 9000302892.

**ప్ర. బెండ పంటలో ఆకుల అడుగుభాగాన పురుగులు ఉన్నాయి మరియు పసుపు రంగులోకి మారుతున్నాయి. నివారణ తెలపండి?**

జ. బెండ పంటలో తెల్లదోమ ఆశించినది. నివారణకు ఎసిటామిప్రైడ్, 0.4 గ్రా. లేదా ఎసిఫేట్, 1.5 గ్రా. ను లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

3. సుభాష్, పత్రపల్లి గ్రా., వెంకటగిరికోట మం., చిత్తూరు జిల్లా, ఫోన్ : 9441027719.

**ప్ర. ఆలుగడ్డ (బంగాళదుంప) లో ఆకులు, కొమ్మలు పై నల్లని మచ్చలు కనిపిస్తున్నాయి. నివారణ తెలపండి?**

జ. ఆలుగడ్డలో ఎర్లీబ్లైట్ (ఆకుమాడు తెగులు) నివారణకు మాంకోజెబ్. 2.5 గ్రా. లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్, 3 గ్రా.ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చెయ్యాలి.

4. సుధాకర్ రెడ్డి, టి.పుట్టురు గ్రా., తవనంపల్లి మం., చిత్తూరు జిల్లా, ఫోన్ : 9949142016.

**ప్ర. పనస చెట్లు వేసి ఏడు సంవత్సరాలు అయినది. పిందెలు ఎక్కువగా రాలిపోతున్నాయి. నివారణ తెలుపగలరు?**

జ. పనసలో కాయతొలుచు పురుగు ఆశించడం వలన పిందెలు రాలిపోతున్నాయి. నివారణకు మలాథియాన్, 2 మి.లీ. లేదా ఎసిఫేట్, 1.5 గ్రా. ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

5. కె.సత్యనారాయణ, రంగరాయపురం గ్రా., లక్కవరపుకోట మం., విజయనగరం జిల్లా, ఫోన్ : 9440230887

**ప్ర. ఏడు సంవత్సరాల కొబ్బరి పంటలో ఎరువుల యాజమాన్యం తెలపండి?**

జ. 5 సంవత్సరాల వయస్సు దాటిన కొబ్బరి మొక్కలకు ప్రతి చెట్టుకు 1 కేజి యూరియా + 2 కేజీలు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ + 2.5 కేజీలు మ్యూరేట్ ఆఫ్ పొటాష్ + వేప పిండి, 2 కేజీలను చొప్పున వేయవలెను. 15 – 20 రోజుల తరువాత బోరాన్, 100 గ్రాములు చొప్పున ప్రతి చెట్టుకు వేయవలెను.

6. శేఖర్, కొడిమ్యాల గ్రా., జగిత్యాల మం., తెలంగాణ, ఫోన్ : 8874829100

**ప్ర. లిల్లీ పంటలో దుంప కుళ్ళిపోతుంది. నివారణ తెలియజేయగలరు?**

జ. లిల్లీ పంటలో దుంప కుళ్ళు తెగులు నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ ను లీటరు నీటికి కలిపి మొక్క మొదలు దగ్గర పోయాలి.

7. నరసింహారెడ్డి, బి. కొత్తకోట గ్రా., బి. కొత్తకోట మం., చిత్తూరు జిల్లా, ఫోన్ : 8465805430

**ప్ర. బీరలో ఆకులపై తెల్లని వలయాల్లాంటి గీతలు కనిపిస్తున్నాయి. నివారణ తెలపండి?**

జ. బీర పంటలో నామాల పురుగు ఆశించింది. నివారణకు డైమిథోయేట్, 2 మి.లీ.ను లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

# సమీకృత రైతు సమాచార కేంద్ర వాట్సప్ నెంబర్లకు వచ్చిన రైతుల సందేహాలు - సమాధానాలు

83310 56028
83310 56149
83310 56150
83310 56152
83310 56153
83310 56154



1. వేణుగోపాల్, వి.ఎమ్.పురం గ్రా., నింద్ర మం., చిత్తూరు జిల్లా. ఫోన్ : 9000306206

**ప్ర. మామిడిలో పురుగు పూతలో ఉంది, కాయలను కూడా తింటోంది. నివారణ తెలుపగలరు?**

జ. మామిడిలో పచ్చపురుగు ఆశించినది. నివారణకు లామ్డా సైహలోత్రిన్ 0.6 మి.లీ.ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చెయ్యాలి.



2. ఈ. మనోహరరెడ్డి, మద్దూరు గ్రా., చాగలమర్రి మం., కర్నూలు జిల్లా. ఫోన్: 9177950526

**ప్ర. నువ్వుల పంటలో ఆకులపై బూడిద మచ్చలు వచ్చి పసుపు బారుతున్నాయి. నివారణ చెప్పండి?**

జ. నువ్వుల పంటలో బూడిద తెగులు నివారణకు నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు మందును ఒక లీటరు నీటితో కలిపి పైరు పూర్తిగా తడిసేటట్లుగా పిచికారి చేసుకోవాలి.



3. వి.రాఘవరెడ్డి, మడపల్లి గ్రా., చేజర్ల మం., నెల్లూరు జిల్లా. ఫోన్ : 9100637383

**ప్ర. ప్రత్తి పంటలో ఆకులు కుచించుకుపోయి, ముడుచు కుంటున్నాయి. నివారణ తెలపండి?**

జ. ప్రత్తిలో తామరపురుగులు ఆశించడం వలన టొబాకో స్ట్రీక్ వైరస్ తెగులు సోకింది. నివారణకు వయ్యారిభామ, ఉత్తరేణి, గడ్డి చామంతి మొదలగు కలుపు మొక్కలను నిర్మూలించాలి. ఎకరానికి పసుపు మరియు నీలం జిగురు అట్టలు 40 చొప్పున అమర్చుకోవాలి. లీటరు నీటికి థయోమిథాక్సమ్ 0.2 గ్రా. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా మోనోక్రోటోఫోస్ 1.6 మి.లీ.ను కలిపి వారం రోజుల వ్యవధితో 2-3 సార్లు పిచికారి చేసుకోవాలి.



4. వినోద్, పుడిలయదొరువు గ్రా., వాకాడు మం., నెల్లూరు జిల్లా. ఫోన్ : 7729820477

**ప్ర. వేరుశనగ పంటలో వేర్ల దగ్గర బుడిపెలు ఉన్నాయి. కాయలు నల్లగా మారిపోయాయి. నివారణ చెప్పండి?**

జ. వేరుశనగలో నులి పురుగుల ద్వారా కాళహస్తి తెగులు ఆశించింది. నివారణకు నీటి తడి ఇచ్చి కార్బొఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకి 10 కేజీల చొప్పున ఇసుకలో కలిపి పొలమంతటా సమానంగా పడేటట్టు చల్లుకోవాలి. చిరుధాన్యాలతో పంట మార్పిడి చేయాలి.



5. అడబాల రాజమోహన్, పుల్లేటుకుర్రు గ్రా., అంబాజీపేట మం., తూర్పు గోదావరి జిల్లా. ఫోన్ : 9848110978

**ప్ర. తోటకూర ఆకుల అడుగు భాగంలో తెల్లని బొడిపెల వంటివి, ఆకు పై భాగాన లేత పసుపు రంగు మచ్చలు వచ్చి పండుబారు తున్నాయి. నివారణ చెప్పగలరు?**

జ. తోటకూర ఆకులపై తెల్ల మచ్చ తెగులు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లేదా మాంకోజెబ్ 2.5 గ్రా.ను ఒక లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేసుకోవాలి.

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056153 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**



6. విశ్వనాధ్, ఈదులముష్టూరు గ్రా., బత్తలపల్లి మం., అనంతపురం జిల్లా ఫోన్ : 6303508140

ప్ర. బొప్పాయి పంటలో తామర పురుగుల నివారణ చెప్పండి?

జ. బొప్పాయిలో తామర పురుగుల నివారణకు లీటరు నీటికి ఫిప్రోనిల్ 2 మి.లీ. మరియు వేపనూనె (3000 పీపీఎం) 1 మి.లీ. కలిపి పిచికారి చేయాలి. 5 రోజుల తరువాత లీటరు నీటికి ఇమిడాక్లోప్రిడ్ 0.5 మి.లీ. చొప్పున పిచికారీ చేయాలి.



7. లక్ష్మీ నారాయణ, ఎం.ఎస్. పల్లి గ్రా., కంచిలి మం., శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 9110510431

ప్ర. బీర పంటలో పచ్చ పురుగు ఆకులను తింటోంది. నివారణ చెప్పగలరు?

జ. బీర పంటలో కాండం మరియు కాయ తొలుచు పురుగు నివారణకు క్వినాల్‌ఫాస్ 2 మి.లీ.ను ఒక లీటరు నీటికీ కలిపి పిచికారి చేయాలి.



8. కర్రి. శ్రీనివాస రావు, మాధవపట్నం గ్రా., సామర్లకోట మం., తూర్పు గోదావరి జిల్లా. ఫోన్ : 9963620599

ప్ర. జామ కాయలపై ఎర్రని తుప్పు లాంటి మచ్చలు ఏర్పడ్డాయి. నివారణ చెప్పండి?

జ. జామలో గజ్జితెగులు ఆశించింది. నివారణకు ప్రోపికొనజోల్ 1 గ్రా. + మాంకోజెబ్ 2 గ్రా. ఒక లీటరు నీటికి చొప్పున 10-15 రోజుల వ్యవధితో పిచికారి చేసుకోవాలి.



9. గోపి, నాగులపల్లి గ్రా., మునగపాక మం., విశాఖపట్నం జిల్లా. ఫోన్ : 9298907010

ప్ర. ప్రొద్దు తిరుగుడు పంటలో పురుగు ఆకులను, పువ్వులను తిని నష్టపరుస్తున్నది. నివారణ చెప్పగలరు?

జ. పొద్దు తిరుగుడు పంటలో శనగపచ్చ పురుగు ఆశించినది. నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ.ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి.



10. శ్రీనివాసరావు, యం.ఎస్. పల్లి గ్రా., కంచిలి మం., శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 9110510431

ప్ర. సపోటా ఆకులపై నల్లగా మంగు ఏర్పడింది. ఏమి పిచికారి చేయాలి?

జ. సపోట పంటలో మంగు తెగులు నివారణకు సర్ఫ్ 10 గ్రా.ను లీటరు నీటికి కలిపి పిచికారి చేసి మరుసటి రోజున మామూలు నీటితో పిచికారి చేయండి. రెండు రోజుల తరువాత కార్బెండజిం 1 గ్రా. ను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# సమీకృత రైతు సమాచార కేంద్రానికి రైతులు తరచూ అడిగే ప్రశ్నలు

1. పి.గోవిందస్వామి, ఎద్దులవారిపల్లె గ్రా., బంగారుపాలెం మం., చిత్తూరు జిల్లా, ఫోన్ : 9652001367

**ప్ర. వరిలో ఆకులు ముడుచు కుంటున్నాయి. ముడతలో పురుగు ఉంది. నివారణ చెప్పగలరు?**

జ. వరిలో ఆకు చుట్టు పురుగు నివారణకు ఎసిఫేట్, 1.5 గ్రా. లేదా క్లోరోపైరిఫోస్, 2.5 మి.లీ. లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్, 2 గ్రా.ను చొప్పున లీటరు నీటిలో కలిపి పైరు పూర్తిగా తడిసేటట్లుగా పిచికారి చేసుకోవాలి.

2. సుధాకర్, చెన్నంపల్లే గ్రా., బుక్కరాయ సముద్రం మం., అనంతపురం జిల్లా, ఫోన్ : 8886393996

**ప్ర. వేరుశనగ పంటలో ఆకు గూడుగా చేసి పురుగు ఆకులను గీకి తింటోంది. నివారణ తెలుపగలరు?**

జ. వేరుశనగ పంటలో ఆకుముడత ఆశించింది. నివారణకు క్వినాల్ఫాస్, 2.0 మి.లీ లేదా క్లోరోపైరిఫాస్, 2.5 మి.లీ లేదా మోనోక్రోటోఫాస్, 1.6 మి.లీ.ను లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

3. శివ శంకర్, గిద్దలూరు గ్రా., గిద్దలూరు మం., ప్రకాశం జిల్లా, ఫోన్ : 9542618699

**ప్ర. ఆముదం పంటలో కాయలకు పురుగు రంధ్రాలు చేసి నష్టపరుస్తోంది. నివారణకు ఏమి చేయాలి?**

జ. ఆముదంలో కాయతొలుచు పురుగు నివారణకు ఇండోక్సాకార్బ్, 1 మి.లీ. లేదా ఎసిఫేట్, 1.5 గ్రా.ను ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

4. మోషే, చిన్ని ఓబినేనిపల్లి గ్రా., బేస్తవారిపేట మం., ప్రకాశం జిల్లా, ఫోన్ : 9381609791

**ప్ర. ప్రత్తిలో గులాబీ రంగు పురుగు పూతలో ఉంది, పూత, పిందె రాలిపోతున్నాయి. నివారణ చెప్పండి?**

జ. ప్రత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు క్వినాల్ఫాస్, 2.0 మి.లీ లేదా క్లోరోపైరిఫాస్, 2.5 మి.లీ లేదా ప్రొఫెనోఫాస్, 2 మి.లీ లేదా థయోడికార్బ్, 1.5 గ్రా.ను ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

5. ఓబులేశు, వేల్పునూరు గ్రా., వెలుగోడు మం., కర్నూలు జిల్లా, ఫోన్ : 9908114953

**ప్ర. మినుము కాయల్లో రంధ్రాలు ఉండి, లోపల పురుగులు గింజలను తింటోంది. నివారణకు ఏమి పిచికారి చేయాలి?**

జ. మినుములో మారుకా మచ్చల పురుగు నివారణకు కోరోపైరిఫోస్, 2.5 మి.లీ. లేదా ఎసిఫేట్, 1.5 గ్రా. లేదా క్వినాల్ఫాస్, 2 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

6. ఆంజినేయులు, బుధవాడ గ్రా., చీమకుర్తి మం., ప్రకాశం జిల్లా, ఫోన్ : 7661901428

**ప్ర. జామ కాయలపై గజ్జి లాంటి మచ్చలు ఏర్పడుతున్నాయి. ఏమి పిచికారి చేయాలి?**

జ. జామలో గజ్జి తెగులు ఆశించినది. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్, 3 గ్రా.ను లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవదితో రెండు సార్లు పిచికారీ చేసుకోవలెను

7. కాకర్ల ప్రసాద్, కాకాని గ్రా., నరసరావుపేట మం., పల్నాడు జిల్లా. ఫోన్ : 9000612032

**ప్ర. నిమ్మలో ఆకులపై నల్లని మచ్చలు ఎక్కువగా వస్తున్నాయి, నివారణ చెప్పండి?**

జ. నిమ్మలో నల్లదోమ ఆశించినది. నివారణకు అజాడిరక్టిన్ 10000 పి.పి.ఎం., 5 మి.లీ.ను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. వారం రోజుల తరువాత పురుగు ఉధృతి తగ్గనిచో 0.5 మి.లీ. ఇమిడాక్లోరోప్రిడ్ లేదా 0.3 గ్రా. థయోమిథాక్సామ్‌ను లీటరు నీటికి కలిపి 7 రోజుల వ్యవధితో 3 సార్లు మార్చి మార్చి పిచికారి చేయాలి.

8. కె. రాజేష్ యాదవ్, ధర్మవరం గ్రా., డోన్ మం., కర్నూలు, ఫోన్ : 9948828548

**ప్ర. మల్లెలో పూల మొగ్గలు గులాబి రంగులోకి మారి ఎండిపోతున్నాయి. నివారణ తెలుపగలరు?**

జ. మల్లెలో మొగ్గతొలుచు పురుగు లార్వా దశలో ఆశించింది. నివారణకు క్వినాల్ఫాస్, 2 మి.లీ.ను 1 లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేసుకోవాలి.

9. శ్రీరాములు రెడ్డి, మదనపల్లి గ్రా., చిన్నతిప్పసముద్రం మం., చిత్తూరు జిల్లా, ఫోన్ : 9966282162

**ప్ర. మామిడి ఆకులు, కాయలపై మంగు మచ్చలు ఉన్నాయి. నివారణ తెలపండి?**

జ. మామిడిలో మసి మంగు తెగులు నివారణకు ముందుగా రసం పీల్చే పురుగులను అరికట్టడానికి మోనోక్రోటోఫాస్, 1.6 మి.లీ.ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్, మాంకోజెబ్ లేదా కార్బండిజమ్ 2 గ్రా.ను లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. గంజి ద్రావణాన్ని తయారుచేసి ఆకులు, కాయలపై పిచికారి చేస్తే మసి, మంగు తొలగించబడతాయి.

10. హేమంత్, ప్రతిపాడు గ్రా., వెంకటగిరికోట మం., చిత్తూరు జిల్లా. ఫోన్ : 9550658087.

**ప్ర. అరటి పంటలో దుంపకుళ్ళుకు నివారణ చెప్పండి?**

జ. అరటి పంటలో బాక్టీరియా దుంప కుళ్ళు నివారణకు మొక్కల మొదళ్ళ వద్ద మట్టి బాగా తడిసేలా లీటరు నీటికి 25 గ్రా. బ్లీచింగ్ పౌడర్ ఒకసారి, తరువాత సూడోమోనాస్ 50 గ్రా. ఇంకోసారి లీటరు నీటిలో కలిపి ప్రతి మొక్కకి పోయాలి.

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**




# రైతుల స్పందన

వేరుశనగ పంటలో టిక్కా ఆకుమచ్చ తెగులు నివారణకు ఐ.సి.సి. వారి సూచన మేరకు టెబ్యుకొనజోల్ 1 మి.లీ. ఒక లీటరు నీటికి చొప్పున కలుపుకొని పిచికారి చేసాను. తెగులు ఉధృతి తగ్గింది. తగిన సూచన చేసిన సమీకృత రైతు సమాచార కేంద్రం వారికి ధన్యవాదాలు.

పి నిరంజన్
కర్లపూడి గ్రా.,
కోట మం.,
నెల్లూరు జిల్లా
ఫోన్ : 7731082580.

హనుమంతరావు,
పూనూరు గ్రా.,
ఎద్దన్నపూడి మం.
ప్రకాశం జిల్లా,
ఫోన్ : 9100196794

బెండ పంటలో తెల్లదోమ నివారణకు సమీకృత రైతు సమాచార కేంద్రం వారిని సంప్రదించి వారి సూచన మేరకు డైఫెంత్యురాన్ 1.25 గ్రా.ఒక లీటరు నీటికి చొప్పున కలుపుకొని పిచికారి చేసాను. తెల్లదోమ ఉధృతి తగ్గింది. మంచి సూచన చేసిన ఐ.సి.సి. వారికి కృతజ్ఞతలు.

సమీకృత రైతు సమాచార కేంద్రం వారి సూచన మేరకు మినుములో మారుకా మచ్చల పురుగు నివారణకు నోవాల్యురాన్ 1.0 మి.లీ. ను ఒక లీటరు నీటికి చొప్పున కలుపుకొని పిచికారి చేసాను. పురుగు తగ్గింది. వారికి ధన్యవాదాలు.

యస్.శ్రీనివాస రావు,
కొమరోలు గ్రా.,
రోలుగుంట మం.,
విశాఖపట్నం జిల్లా,
ఫోన్ : 9290911119.

కె. చెంచు రామయ్య,
ఇప్పకుంట గ్రా.,
పొన్నలూరు మం.,
ప్రకాశం జిల్లా.
ఫోన్ : 8328113056

శనగ పంటలో తుప్పు తెగులు నివారణకు సమీకృత రైతు సమాచార కేంద్రం వారిని సంప్రదించి వారి సూచన మేరకు హెక్సాకొనజోల్ 2 మి.లీ.ను ఒక లీటరు నీటికి చొప్పున కలుపుకొని పిచికారి చేశాను. తెగులు తగ్గింది. తగిన సూచన చేసిన ఐ.సి.సి. వారికి ధన్యవాదాలు

సమీకృత రైతు సమాచార కేంద్రం వారిని సంప్రదించి వారి సూచన మేరకు మామిడి పంటలో ఆకుగూడు పురుగు నివారణకు ప్రొఫినోఫాస్ 2 మి.లీ.ను ఒక లీటరు నీటికి చొప్పున కలుపుకొని పిచికారి చేశాను. పురుగు ఉదృతి తగ్గింది. మంచి సలహా ఇచ్చిన ఐ.సి.సి. వారికి ధన్యవాదాలు.

సాయి క్రిష్ణ,
పుత్తూరు గ్రా.,
కె.ఆర్. కండ్రిగ మం.,
చిత్తూరు జిల్లా.
ఫోన్ : 7799867622

కె. సుబాష్,
పట్రపల్లి గ్రా.,
వెంకటగిరికోట మం.,
చిత్తూరు జిల్లా
ఫోన్ : 9441027719

బంగాళదుంపలో శనగపచ్చ పురుగు నివారణకు సమీకృత రైతు సమాచార కేంద్రం వారి సూచన మేరకు క్లోరాంత్రానిలిప్రోల్ 60 మి.లీ. మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేశాము. పురుగు ఉధృతి తగ్గింది. మంచి సూచన చేసిన ఐ.సి.సి. వారికి అభినందనలు.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# ఉత్తమ సేవలందిస్తున్న ఆర్.బి.కె. సిబ్బంది



**ఎల్. మహేష్**
బంటుపల్లి గ్రా., రణస్థలం మం., శ్రీకాకుళం జిల్లా



**కె. సాయి శిరి చందన**
గోట్లమ్ గ్రా., బొందపల్లి మం., విజయనగరం జిల్లా



**జి. దిలీప్ చక్రవర్తి**
బోని గ్రా., ఆనందపురం మం., విశాఖపట్టణం జిల్లా



**ఆనం ఝాన్సీరాణి**
వెంకటాయపాలెం గ్రా. గోపాలపురం మం., తూ,గో. జిల్లా



**ఎ. అనూష**
గొల్లకోడేరు గ్రా., పాలకోడేరు మం., పశ్చిమ గోదావరి జిల్లా



**యం. నాగలక్ష్మి**
లింగవరం గ్రా., గుడివాడ మం., కృష్ణా జిల్లా



**ఎస్‌కె. షామిమ్**
కొండూరు గ్రా., మేడికొండూరు మం., గుంటూరు జిల్లా



**చిలకా వివేఖ శిశిర**
వడంపల్లి గ్రా., యర్రగొండపాలెం మం., ప్రకాశం జిల్లా



**వినయ్‌కుమార్ ఇత్తడి**
తాళ్ళాయపాలెం గ్రా., కావలి మం., నెల్లూరు జల్లా



**ఎస్. చాంద్‌బేగం**
శంకరాయపేట గ్రా., పెద పంజాణి మం., చిత్తూరు జిల్లా



**మల్లె సిద్దమ్మ**
అన్నలూరు గ్రా., మైదుకూరు మం., కడప జిల్లా



**ఎస్.జి. రమ్యకృష్ణ**
కన్నెపల్లి గ్రా., బ్రహ్మసముద్రం మం., అనంతపూర్ జిల్లా



**జి. లింగన్న**
గోవర్ధనగిరి గ్రా., వెల్దుర్తి మం., కర్నూల్ జిల్లా



**ఎస్. షబానా**
జర్మరిక్ తండా, తనకల్ మం., శ్రీ సత్యసాయి జిల్లా



**బుడ్డ మణికంఠ**
ప్యాపర్రు గ్రా., అమర్తలూరు మం., బాపట్ల జిల్లా



**కె. రాజబాబు**
గిడుతూరు గ్రా., మాకవరపాలెం మం., అనకాపల్లి జిల్లా



**సద్దా పరమేశ్వరరావు**
జి.కె. వీధి గ్రా., జి.కె. వీధి మం., అల్లూరి సీతారామరాజు జిల్లా



**బి. ప్రీతి**
తుమరాడ గ్రా., పాలకొండ మం., మన్యం జిల్లా



**పి. సమంత రెడ్డి**
గుడిపూడి గ్రా., సత్తనపల్లి మం., పల్నాడు జిల్లా



**టి. ఇంద్రావతి**
లింగగూడెం గ్రా., పెనుగంచిప్రోలు మం., ఎన్.టి.ఆర్. జిల్లా



**గుత్తుల సాయిప్రియ**
అంగర గ్రా., కపిలేశ్వరం మం., కోనసీమ జిల్లా



**సాయి లోకేష్**
పాతగడ గ్రా., కలికిరి మం., అన్నమయ్య జిల్లా



**శివప్రసాద్**
ఆకుర్తి గ్రా., శ్రీకాళహస్తి మం., తిరుపతి జిల్లా



**రాజాల అబ్బాయ్**
ముక్కొల్లు గ్రా., కిర్లంపూడి మం., కాకినాడ జిల్లా



**కల్లు రవీంద్ర**
కాశిపాడు గ్రా., గన్నవరం మం., ఏలూరు జిల్లా



**అశోక్ కుమార్**
కురుకుంద-2, ఆత్మకూరు మం., నంద్యాల జిల్లా



# ఆర్.బి.కె. ఛానెల్



(ఆర్.బి.కె. స్టూడియో, గన్నవరం)

శ్రీ వై. ఎస్ జగన్ మోహన్ రెడ్డి
గౌ. ముఖ్యమంత్రి వర్యులు, ఆంధ్రప్రదేశ్

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి
వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మాత్యులు, ఆంధ్రప్రదేశ్

## రైతుల కోసమే

## రైతు భరోసా కేంద్రాల ఛానెల్ యూట్యూబ్ లో

**RBK ఛానెల్ అందిస్తుంది**

వ్యవసాయ మరియు అనుబంధ రంగాలలో నిరంతర సాంకేతిక సమాచార ప్రసారాలు

- నిష్ణాతులైన వ్యవసాయ రంగ నిపుణులతో మేలైన యాజమాన్య పద్ధతులపై పూర్తి సమాచారం
- సాగు సమస్యలకు సత్వర పరిష్కారానికి శాస్త్రవేత్తలతో చర్చా ప్రసారాలు.
- అభ్యుదయ రైతుల అనుభవాలు మరియు విజయ గాధలు
- రైతులతో ముఖాముఖి చర్చలు
- ప్రభుత్వం అందించే రైతు సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహనా ప్రసారాలు ..
- మార్కెట్ ధరల సమాచారం




ఆర్.బి.కె. ఛానెల్ ద్వారా ప్రసారమయ్యే సాంకేతిక సమాచారం
రైతు భరోసా కేంద్రాలలోని స్మార్ట్ టి.వి.ల ద్వారా రైతులు వీక్షించవచ్చు

**సబ్ స్క్రైబ్ చేసుకోండి - ఎంతో సులభంగా - ఇలా**

మీ స్మార్ట్ ఫోన్‌లో యూట్యూబ్ యాప్‌లో
ఆర్.బి.కె. ఛానెల్‌లో సబ్ స్క్రైబ్ బటన్ నొక్కటమే
















**మరింత సమాచారం కోసం 155251కు కాల్ చేయండి లేదా మీ దగ్గరలో ఉన్న ఆర్.బి.కెను సంప్రదించండి**